


18 వ వసంతంలోకి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
గ్రేటర్ హైదరాబాద్





మంగళవారం 11 ఫిబ్రవరి 2025 పేజీలు 10


### యుద్ధప్రాతిపదికన పైప్ లైన్

# మరమ్మతులు చేపట్టాలి




మియాపూర్,మేజర్ న్యూస్ : మియాపూర్ డివిజన్ పరిధిలోని బొల్లారం రోడ్డు సత్యలక్ష్మి నగర్ కాలనీ వద్ద మంజీర మంచి నీటి పైప్ లైన్ పగిలిపోయింది. ఈ క్రమంలో జలమండలి అధికారులు వెంటనే వునరుద్ధరణ పనులను చేపట్టారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ జలమండలి అధికారులు,కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ చాలా సంవత్సరాల క్రితం వేసిన పాత పైపులు అవ్వడంతో ,వాటి జీవిత కాలం తగ్గడంతో కరెంట్ అన్ ,ఆఫ్ చేసే క్రమంలో గ్యాస్ వాయువు ఏర్పడి పగిలిపోతాయి అన్నారు. ఇటువంటి సమస్య వునరావృాఎతం కాకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటామని, సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపడుతున్నామని అన్నారు. మంచినీటి సరఫరాలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా జలమండలి, జిహెచ్ఎంసి ,ట్రాఫిక్ విభాగం అధికారులు సమన్వయం చేసుకుని పైప్ లైన్ వునరుద్ధరణ పనులు వెంటనే చేపట్టి మరమ్మతు పనులు వూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన జలమండలి అధికారులు డీజీఎం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

### అభివృద్ధి పనులకు

# ప్రత్యేక నిధులు కేటాయించాలి

### జోనల్ కమిషనర్ రవికుమార్‌కు ఎమ్మెల్యే మర్రి వినతి




మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని వివిధ డివిజన్ లలో సీసీ రోడ్లు, పార్కులు, శ్మశానవాటికలు అభివృాఎద్ధి పనుల కోసం ప్రత్యేకంగా నిధులు కేటాయిం చాలని స్థానిక ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కోరారు. ఈ మేరకు సోమవారం ఆయన, జోనల్ కమీషనర్ రవికుమార్ ను కలసి అభివృాఎద్ధి పనులు కోసం ప్రతిపాదనలు అందచేశారు. అదే విధంగా చాణిక్యపురి కాలనీలో ఎల్ ఈడి థీమ్ పార్క్ ఏర్పాటు చేయాలని,ఓల్డ్ నేరెడ్మెట్ లో గంగవుత్ర సంఘం కమ్యూనిటి హాల్ మొదటి అంతస్తు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు. విమలా దేవి నగర్ తదితర కాలనీలలో సి సి రోడ్ నిర్మాణం చేయాలని, వర్ధ రెడ్డి కాలనీలని పార్క్ లో పవర్ బోర్ ఏర్పాటు చేయాలని, విష్ణువురి ఎక్స్ టెన్షన్ వద్ద బాక్స్ డ్రైనేజీ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరు తూ ప్రతిపాదనలు అందచేశారు. దీనికి జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పందించా రని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌతంనగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత యాదవ్, మల్కాజిగిరి డివిజన్ మాజీ కార్పొరేటర్ నిరుగొండ జగదీష్ గౌడ్, బీఆర్ఎ స్ సీని యర్ నాయకులు రావుల అంజయ్య, మేకల రాముయాదవ్, జీకే హన్మంతరావు, అమీనుద్దీన్, వంశీ ముదిరాజ్, మండలిచిన్నా యాదవ్, తుపాకుల జనార్దన్, సతీష్, బాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### ప్రజావాణి ఫిర్యాదుల సత్వర పరిష్కారంపై

# దృష్టి సారించాం

**● జిహెచ్ఎంసి కమిషనర్ ఇలంబర్తి ● జీహెచ్ఎంసీ వ్యాప్తంగా ప్రజావాణికి 155 అర్జీలు**




హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): ప్రజావాణిలో అందిన ఫిర్యాదుల సత్వర పరిష్కారం పై దృాఎష్టి సారించామని జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి తెలిపారు. జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో నగరంలోని వివిధ ప్రాంతాల నుండి పలు సమస్యల పరిష్కారం కోరుతూ వచ్చిన ప్రజల నుండి కమీషనర్ ఇలంబర్తి వారి సమస్యలను అడుగుతూ అర్జీలను స్వీకరించారు. పలు సమస్యలకు అప్పటికప్పుడు పరిష్కారం దిశగా సూచించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... మిగతా 2లో

# క్రీడలతో శారీరక మానసిక దృఢత్వం

### మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్



అమీర్ పేట,మేజర్ న్యూస్:క్రీడలతో శారీరక మానసిక దృాఎఢత్వం లభిస్తుందని మాజీ మంత్రి,సనత్ నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ప్రతి ఏడాది బైసాకిని వురస్కరించుకొని నిర్వహించే క్రీడా పోటీల ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య ఆహ్వానితులుగా హాజరయ్యారు. క్రికెట్ వురుషుల విభాగంలో విజేతలుగా నిలిచిన రాయల్ చాలెంజర్స్ టీంకు మొదటి, రెండో స్థానంలో నిలిచిన కిషన్ భాగ్ టీంకు రెండో బహుమతి,మహిళల విభాగంలో ప్రిన్స్ 1, ప్రిన్స్ 2లకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడా పోటీల్లో వివిధ ప్రాంతాలకు చెందినవారు పోటీ పడతారన్నారు. అంతేకాకుండా వారంతా ఒకే చోట కలిసి స్నేహాన్ని పెంపొందించుకునే వీలుంటుందన్నారు. క్రీడా స్ఫూర్తితో ప్రాంతీయ,భాషా అంతరాలు తగ్గుతాయని అభిప్రాయపడ్డారు. నిర్వాహకులు బైసాకిని వురస్కరించుకొని ప్రతి ఏడాది పోటీలను నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో అమీర్ పేట డివిజన్ బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నామన సంతోష్ మణి కుమార్,నాయకుడు ప్రవీణ్ రెడ్డి, అమీర్ పేట గురుద్వార్ అధ్యక్షుడు దర్శన్ సింగ్,కార్యదర్శి సురేందర్ సింగ్,నరేందర్ సింగ్,సుమిత్ సింగ్,మాంటి, మోను,పప్పు,సోను,కక్కు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 18న జరిగే ఆర్ఎంపి, పిఎంపిల మహాసభకు తరలి రండి

## తెలంగాణ ఆర్.ఎం.పి, పిఎంపి సంఘాల జేఏసీ నేతల విజ్ఞప్తి




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : ఈనెల 18న ఇందిరాపార్క్ వద్ద జరిగే ఆర్.ఎం.పి, పి.ఎం.పి ల ఆత్మగౌరవ మహాసభకు తెలంగాణ వ్యాప్తంగా ఉన్న గ్రామీణ వైద్యులు తరలిరావాలని తెలంగాణ ఆర్.ఎం.పి, పి.ఎం.పి సంఘాల ఉమ్మడి వేదిక నేతలు పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం హైదర్గూడా, ఎన్ఎస్ఎస్ భవనంలో జరిగిన విలేకరుల సమావేశంలో సీనియర్ నాయకులు విజ్ఞాన దర్శిని రమేష్, ఐక్యవేదిక నాయకులు బాల బ్రహ్మాచారీలతో కలిసి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చొప్పరి శంకర్ ముదిరాజ్ మాట్లాడారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం తమకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు. తెలంగాణ మెడికల్ కౌన్సిల్ గ్రామీణ వైద్యులపై జరువుతున్న దాడులను అరికట్టి , నమోదైన కేసులను రద్దు చేయాలని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ తమకు శిక్షణ తరగతులు నిర్వహించి 13వేల మందికి గుర్తింపు సర్టిఫికెట్లు అందజేశాడని అన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత పదేండ్లు బీఆర్ఎస్ ప్రభుత్వం, తమను మోసం చేసిందని ఆవేదన చెందారు. కాంగ్రెస్ ప్రభుత్వం మరల తమకు శిక్షణ తరగతులు నిర్వహించి, గ్రామీణ వైద్యులుగా గుర్తింపు సర్టిఫికెట్లు అందజేయాలని విజ్ఞప్తి చేశారు. లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గ్రామీణ వైద్యులు ఉద్యమ బాట పడతారని హెచ్చరించారు. ఈ సమావేశంలో డాక్టర్ వెంకట్ రెడ్డి, డాక్టర్ బాలరాజు, అశోక్ ,భాస్కర్ ,బాలకృష్ణారెడ్డి, మోహన్ నేత, సదానందం తదితరులు పాల్గొన్నారు.

# స్పోర్ట్స్ డేటా గేమ్థాన్'ను ప్రారంభించిన ఎఫ్ఐఎఫ్ఎస్

## భారతదేశ ప్రీమియర్ ఇనిస్టిట్యూట్ల కోసం స్పోర్ట్స్ ఏఐ ఛాలెంజ్

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : స్పోర్ట్స్ టెక్లో భారత దేశాన్ని గ్లోబల్ హబ్గా మార్చాలనే లక్ష్యంతో ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఫాంటసీ స్పోర్ట్స్(ఎఫ్ఐఎఫ్ఎస్) ఆధ్వర్యంలో డ్రీమ్11 సమర్పనలో స్పోర్ట్స్ ఏఐ ఛాలెంజ్ 'స్పోర్ట్స్ డేటా గేమ్థాన్'ను ప్రారంభించినట్లు ఎఫ్ఐఎఫ్ఎస్ డైరెక్టర్ జనరల్ జాయ్ భట్టాచార్య పేర్కొన్నారు. సోమవారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో మాట్లాడుతూ .. ఈ అధునాతన సాంకేతిక పోటీ డేటాను సమగ్ర పరచడంతో పాటు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ), మెషిన్ లెర్నింగ్(ఎంఎల్) వంటి అభివృఎద్ధి చెందుతున్న సాంకేతికతలను క్రీడలకు ఉపయోగించు కోవడానికి నూతన మార్గాలను అన్వేషించే దిశగా అడుగులేస్తుందన్నారు. ఈ గేమ్థాన్లో ప్రీమియర్ ఇన్స్టిట్యూట్ల నుండి విద్యార్థి జట్లు పాల్గొంటాయన్నారు. 'స్పోర్ట్స్ డేటా గేమ్థాన్' అనేది ఆవిష్కరణకు




ప్రోత్సాహక వేదికగా మారడంతో పాటు భారతదేశాన్ని స్పోర్ట్స్ టెక్నాలజీలో ప్రపంచ నేతగా ఎదగడమే లక్ష్యంగా ముందుకు తీసుకెళ్లనుందని పేర్కొన్నారు. ఈ తరంలో వేగంగా అభివృఎద్ధి చెందుతున్న స్పోర్ట్స్ అనలిటిక్స్ రంగంలో యువ ప్రతిభను పెంపొందించడంతో గేమ్థాన్ అభిమానుల భాగస్వామ్యాన్ని పునర్నిర్వచించడానికి అత్యాధునిక సాంకేతికత, డిజిటల్ కంటెంట్ అనుసంధానం చేసే విశిష్టమైన వ్యవస్థను పెంపొందిస్తుందన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదుల సత్వర పరిష్కారంపై దృష్టి సారించాం

**మొదటి పేజీ తరువాయి :**ప్రజావాణిలో ఆయా విభాగాలకు సంబంధించి అందిన ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులన్నింటినీ విభాగాల వారీగా పరిశీలన చేసి ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామని, అదేవిధంగా సర్కిల్ వారీగా ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో అత్యధికంగా టౌన్ ప్లానింగ్ విభాగానికి సంబంధించిన ఫిర్యాదులు అందుతున్నాయని, 2025 జనవరి నుండి ఇప్పటి వరకు టౌన్ ప్లానింగ్ కు సంబంధించి 330 ఫిర్యాదులు అందగా, అందులో 190 ఫిర్యాదులను పరిష్కరించినట్లు తెలిపారు. ఆయా ఫిర్యాదుల పరిష్కారం పై ప్రతి వారం సమీక్షిస్తున్నట్లు కమీషనర్ తెలిపారు. జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 59 విన్నపాలు రాగా, అందులో టౌన్ ప్లానింగ్ విభాగానికి సంబంధించి 34, ఇంజనీరింగ్ మెయింటెనెన్స్ 6, ట్యాక్స్, వెటర్నరీ విభాగాలకు 3 చొప్పున, ఫైనాన్స్, హెల్త్, ఎలక్ట్రికల్ విభాగాలకు రెండు చొప్పున, శానిటేషన్, లేక్స్, యు.సి.డి విభాగాలకు ఒకటి చొప్పున ఫిర్యాదులు అందగా, ఫోన్ ఇన్ ద్వారా 4 ఫిర్యాదులు అందాయని తెలిపారు. జిహెచ్ఎంసి పరిధిలోని ఆరు జోన్లలో మొత్తం 96 అర్జీలు అందాయని, అందులో కూకట్ పల్లి జోన్ లో 41, ఎల్బీనగర్, శేరిలింగంపల్లి జోన్ లలో 13 చొప్పున, సికింద్రాబాద్ జోన్ లో 11, చార్మినార్ జోన్ లో 7, ఖైరతాబాద్ జోన్ లో ఒక్క ఫిర్యాదు అందిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్లు శివ కుమార్ నాయుడు, గీతా రాధిక, పంకజ, అశోక్ సామ్రాట్, రఘు ప్రసాద్, వేణుగోపాల్ రెడ్డి, చంద్రకాంత్ రెడ్డి, యాదగిరి రావు, యు.బి.డి డైరెక్టర్ వెంకటేశ్వర్లు, అడిషనల్ సి.సి.పి లు ప్రదీప్, గంగాధర్, (ఎల్.ఏ) స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాము నాయక్, ఎస్టేట్ అధికారి ఉమా ప్రకాష్, జె.సి రెవెన్యూ మహేష్ కులకర్ణి, డిప్యూటీ సీఈ పనసారెడ్డి, వాటర్ వర్క్స్ సాయి రమణ తదితరులు పాల్గొన్నారు.

# జయజ్యోతి సిమెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్..

# 30వ మైన్స్ ఎన్విరాన్ మెంట్ మినరల్ కన్జర్వేషన్ వీక్ ముగింపు కార్యక్రమం

## పలువురికి అవార్డులు అందజేత




హైదరాబాద్, మేజర్ న్యూస్: మై హోం ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ గ్రూప్ కు చెందిన శ్రీ జయజ్యోతి సిమెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ - ఎస్.జె.సి.పి.ఎల్ 30వ మైన్స్ ఎన్విరాన్ మెంట్, మినరల్ కన్జర్వేషన్ వీక్ ముగింపు కార్యక్రమం విజయవంతంగా జరిగింది. మైన్స్ ఎన్విరాన్ మెంట్, మినరల్ కన్జర్వేషన్ కౌన్సిల్ సహకారంతో ప్రోగ్రాంను నిర్వహించారు. శంషాబాద్ లోని మల్లిక కన్వెన్షన్ హాల్ వేదికగా ఈవెంట్ ను చేపట్టారు. పి.ఎన్ శర్మ (కంట్రోలర్ జనరల్ - ఇన్ ఛార్జ్, ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్, నాగ్ పూర్) దీనికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జయకృాఎష్ణ బాబు (కంట్రోలర్ ఆఫ్ మైన్స్ (ఎస్.జెడ్), ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్, బెంగళూరు), వి.ఎస్ నారంగ్ (డైరెక్టర్ -టెక్నికల్, మై హోం ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్),చంద్రశేఖర్ పాండే.(డైరెక్టర్ - ఆపరేషన్స్,మై హోం ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ ),బి.సి గురివి రెడ్డి (ఛైర్మన్ ఎంఈ, ఎంసీ 2024-25 సీనియర్ వైస్ ప్రెసిడెంట్ -వర్క్స్, ఎస్.జె.సి.పి.ఎల్) ఇందులో పాల్గొన్నారు. వీరితో పాటు ఇ. వాసుదేవన్ (కన్వీనర్ ఎంఈ, ఎంసీ 2024-25, జనరల్ మేనేజర్ - మైన్స్, ఎస్.జె.సి.పి.ఎల్), దర్శన్ దీప్ భరద్వాజ్ (కో-పాట్రన్ ఎంఈ, ఎంసీ 2024-25, డీసీఓఎం (ఐ/సి), విజయవాడ రీజియన్), రామ్ కిషన్ (పాట్రన్ ఎంఈ, ఎంసీ 2024-25, డీసీఓఎం (ఐ/సి), హైదరాబాద్ రీజియన్) తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా పర్యావరణానికి సంబంధించిన ప్రతిజ్ఞ చేశారు. పలు స్టాల్స్ ను ప్రదర్శించి. అనంతరం ప్రముఖులు ప్రసంగించారు. ఎస్.జె.సి.పి.ఎల్ అందిస్తున్న సేవలను వివరించారు. ఆ తర్వాత వివిధ కేటగిరీల్లో బహుమతుల ప్రధానోత్సవం జరిగింది. వివిధ రకాల సాంస్కృాతిక కార్యక్రమాలు వీక్షకులను ఆకట్టుకున్నాయి.

## అభివృద్ధి పనుల కోసం నిధులు మంజూరు చేయండి




హయత్ నగర్, మేజర్ న్యూస్: ఎల్బీనగర్ నియోజకవర్గం లోని మనసురాబాద్ డివిజన్లో అభివృాఎద్ధి పనుల కోసం నిధులు మంజూరు చేయాలని సోమవారం జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి జోనల్ కమిషనర్ శ్రీ హేమంత్ కేశవ్ పాటిల్ ని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ టెండర్ అయి బడ్జెట్ సాంక్షన్ కోసం పెండింగ్ లో ఉన్న పనులనుకు నిధులు విడుదల చేయాలని కోరారు. దీనికి సానుకూలంగా స్పందించి రూ.2 కోట్ల నిధులను సి.సి రోడ్లు, ఇతర పనులకు మంజూరు చేశారు. దీంతో జోనల్ కమిషనర్ కి హృాఎదయపూర్వక కృాఎతజ్ఞతలు తెలిపారు. మంజూరైన నిధులను ఆయా డివిజన్లలో అభివృాఎద్ధి పనుల కోసం ఖర్చు చేయనున్నట్లు చెప్పారు.

# కుల గణన రీ సర్వే చేయాలి

## బిసి రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షుడు కోట్ల వాసుదేవ్




వనస్థలిపురం,మేజర్న్యూస్ఃకుల గణన రీ సర్వేచేయాలని, ఏదైతే కులగణనలో బీసిల లెక్కలు తక్కువగా చేసి చూపించిన లెక్కలు పచ్చి అబద్ధపు లెక్కలు అని ఓబిసి జాయింట్ యాక్షన్ కమిటి చైర్మన్ డాక్టర్ అవ్వారు వేణుకుమార్, బిసి రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షులు కోట్ల వాసుదేవ్, గిరిజన సంక్షేమ సంఘం అధ్యక్షుడు కొర్ర లక్పతి ల ఆధ్వర్యంలో సోమవారం హస్తినాపురం చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వద్ద ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి, మాజీ మంత్రి జానారెడ్డి దిష్టి బొమ్మలను దగ్గదం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ అవ్వారు వేణు మాట్లాడుతూ అసెంబ్లీలో లోతుగా చర్చలు జరపకుండా బీసిల లెక్కలు ఇంతేనని ప్రభుత్వం చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. బిసి లెక్కలను మండలాల వారిగా బహిర్గతం చేయాలని డి మాండ్ చేశారు. డేటా ఎక్కడ పొరపాటు జరిగిందో సరి చూసుకోవాలన్నారు. కోట్ల వాసుదేవ్ మాట్లాడుతూ 60 శాతం పైన ఉన్న బీసీలను 46 శాతం చూపించి మోసం చేశారని, కుల గణన లెక్కలు పెద్ద బోగస్ అన్నారు. లెక్కలను సవరించాలని లేని పక్షంలో రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్పార్టీకి బిసిలుతగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. లక్పతి మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బిసి లెక్కలు తగ్గాయని, 5 శాతం ఉన్న అగ్రకులాలు 15 శాతం ఎలా అయ్యారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో శ్రీ కాంత్, శివ, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## జలమండలిలో ఉద్యోగ సంఘాల ఎన్నికల కోసం ధర్నా



జలమండలి ఎంప్లాయీస్ యూనియన్ (కాంగ్రెస్ అనుబంధ సంఘం), వాటర్ వర్క్స్ ఎంప్లాయీస్ యూనియన్ 2873(బీఆర్ఎస్ అనుబంధం) సంఘాల ఆధ్వర్యంలో చిక్కడపల్లి లేబర్ కమిషినర్ ఆఫీస్ ప్రాంగణంలో ధర్నా నిర్వహించారు. జలమండలిలో ఉద్యోగసంఘాల ఎన్నికలు జరిపించాలని వారు డిమాండ్ చేసారు. ఎమ్మెల్సీ ఎన్నికల దృష్ట్యా ఇప్పుడు వీలుకాదని అధికారులు జలమండలి ఉద్యోగసంఘాల నేతలకు సర్దిచెప్పడం జరిగింది. కాంగ్రెస్అనుబంధ సంఘనేతలు-సతీశ్కుమార్, కే.రాజిరెడ్డి, మహ్మద్ జహంగీర్ ,నర్సింగ్రావు తదితరులు పాల్గొన్నారు. బీఆర్ఎస్ ఉద్యోగసంఘాల నేతలు-రాంబాబు యాదవ్, జ్ఞానే శ్వర్ , మేడ్చల్ శ్రీనివాస్, నిరంజన్, రాంబాబు, రాములు యాదవ్ త దితర జలమండలి నేతలు పాల్గొన్నారు.
**-ముషీరాబాద్,మేజర్న్యూస్**

## ఢిల్లీలో బిజెపి గెలుపుకు శ్రమించిన కేంద్ర మంత్రి, కిషన్ రెడ్డిని సన్మానించిన ఆచార్య ముదిరాజ్ యుద్ధవీర్ కట్ట



హైదరాబాద్ / మేజర్ న్యూస్ : తెలంగాణ నుండి కేంద్ర ప్రభుత్వం లోప్రాతినిధ్యం వహిస్తున్న కిషన్ రెడ్డి, ఢిల్లీలో బిజెపి గెలుపు కోసం నిత్యం శ్రమించి తనకు అగ్ర నాయకత్వం అప్పగించిన భాద్యతను విజయ వంతంగా నెరవేర్చిన సందర్బంగా, ఓబీసీ మేధావులు విభాగం తెలంగాణ రాష్ట్ర కార్యావర్గం ఆధ్వర్యంలో, అధ్యక్షులు. ఆచార్య యుద్ధవీర్ ముదిరాజ్ కట్ట, ఆయనను ఘనంగా సన్మానించారు. దేశ ప్రజలు మోడీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని, ప్రభల సాక్షం ఢిల్లీ ప్రజలు బిజెపి గెలుపు కు కారణం అన్నారు. ప్రజల ఆకాంక్షల మేరకు మోడీ నాయకత్వం పని చేస్తోందని ఆచార్య గుర్తు చేశారు. కార్యక్రమం లో మహంకాళి జిల్లా, బిజెపి అధ్యక్షులు నాగేశ్వర్ రెడ్డి, బిజెపి, సికింద్రాబాద్ అసెంబ్లీ ఇంచార్జి భరత్ గౌడ్, ఇతర సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# అన్నదానం...

## కాశీలో అన్నదానం చేసిన బీజేపీ గీతా మూర్తి.



ముషీరాబాద్ / రవీంద్ర భారతి మేజర్ న్యూస్ : బ్రహ్మ స్వ భవనం ట్రస్ట్ తరఫున ట్రస్టీ లు గా ఉన్న దర్శనం శర్మ, చంద్ర శేఖర శర్మ, రాధా కృష్ణ శర్మ మొదలగు వారు వారణాశి లోని సోనార్ పుర లో వారి ట్రస్ట్ తరఫున ప్రజలకు అన్న దానం చేసారు. ఈ కార్యక్రమంలో బీజేపీ తెలంగాణ సంస్థా గత ఎన్నికల కో రిటర్నింగ్ అధికారిణి, మహిళా మోర్చా రాష్ట్ర మాజీ అధ్యక్షురాలు గీతా మూర్తి ప్రత్యేక అతిథిగా పాల్గొని ప్రసాద వితరణ చేసారు. ఈ కార్యక్రమంలో మరీచిక, విజయ లక్ష్మి, నాగ నాథ్ కులకర్ణి, లలితా శర్మ, వర లక్ష్మి శర్మ, శ్రీ, లీలా వతి, అభినవ్ శర్మ, శ్రీజ, ఇతరులు కూడా పాల్గొని అన్న దానం గావించారు. ఇదే ప్రాంతం లో రెండు రోజుల క్రితం శృంగేరి జగద్గురు శంకరాచార్య విధుశేఖర భారతీ స్వామి సన్నిధానం బ్రహ్మ స్వీ భవన శిలాన్యాసం చేశారు.

## సీతారాముల కల్యాణం మహోత్సవంలో పాల్గొన్న పిఏసి చైర్మన్ అరెకపూడి గాంధీ



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని వివేకానంద నగర్ కాలనీలో పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ దంపతులు, చంద్రశేఖర్ దంపతుల ఆధ్వర్యంలో వారి నివాసంలో పునర్వసు నక్షత్రం సందర్భంగా శ్రీ సీతారాముల కల్యాణం మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను స్వామి వారికి కుటుంబ సభ్యులతో కలిసి అందచేసి కల్యాణం మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ సతీమణి శ్యామల దేవి, కుమారుడు పృథ్వి గాంధీ, కోడలు భార్గవి , సురేష్ బాబు, అరుణ కుమారి హైదర్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోతుల రాజేందర్, వేరపనేని శ్రీనివాస్ రావు తదితరుల పాల్గొన్నారు.

# నాట్య ప్రదర్శన



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : శంకర మఠం లో శ్రీ ఆకాంక్ష చారిటబుల్ ట్రస్ట్ ,శ్రీ లాస్య నాట్యాలయ సంయుక్త ఆధ్వర్యంలో భరత నాట్య ప్రదర్శన జరిగింది. యువ కళావాహినిధ్యక్షులు లంక లక్ష్మీ నారాయణ అధ్యక్షతన జరిగింది. .ఈ కార్యక్రామనికి ముఖ్య అతిధిగా విచ్చేసిన మాజీ కేంద్ర మంత్రి డా.సముద్రాల వేణుగోపాల చారి పాల్గొన్నారు.ఈ సభలో ప్రముఖ న్యాయవాది కలగా పార్వతి ఆత్మీయ అతిథులుగా పాల్గొని ప్రసంగించారు.బుర్ర మోహన కృష్ణ వ్యాఖ్యాతగా వ్యవహరించారు.శ్రీ ఆకాంక్ష చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు పాలపర్తి సంధ్యారాణి,కన్వీనర్ రఘుశ్రీ సభ సమన్వయం చేశారు.

## ఆలయాలు...ఆధ్యాత్మిక నిలయాలు

### -కార్పొరేటర్ సునీత రాముయాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : ఆలయాలు...ఆధ్యాత్మిక నిలయాలు అని గౌతంనగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ అన్నారు. సోమవారం మల్లికార్జున నగర్ లోని మల్లన్న దేవాలయంలో కలహభైరవ, దక్షిణామూర్తి, విష్ణుమూర్తి, బ్రహ్మ, శ్రీచక్రం,సింహవాహనం విగ్రహాలకు భక్తి శ్రద్ధలతో ప్రాణ ప్రతిష్టగావించారు. ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానం మేరకు ప్రత్యేక పూజా ఈ కార్యక్రమానికి హజరైన కార్పొరేటర్ మేకల సునీతరాముయాదవ్ దంపతులు మాట్లాడుతూ...ఆలయాల సందర్శనతో దైవ ఆశీస్సులు పొందడంతో పాటు,ప్రతి ఒక్కరి లోనూ ఆధ్యాత్మిక చింతన మరింత పెరుగుతుందన్నారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ నాయకులు మేకల రాముయాదవ్, రావుల అంజయ్య తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ధ్వజస్తంభ పునర్ ప్రతిష్టాపన

మంచాల, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 10) : మండలంలోని ఆరుట్ల గ్రామంలో శ్రీ వేణు గోపాల స్వామి ఆలయంలో ధ్వజస్తంభ పునర్ ప్రతిష్టాపన కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. ఉదయం నుంచే గణపతి పూజ, ప్రత్యేక హోమం, పూజలు నిర్వహించారు. వేదపండితుల వేద మంత్రో చ్చరణల నడుమ ధ్వజస్తంభాన్ని పునర్ ప్రతిష్టింపచేశారు. ఈఆర్యక్రమంలో గ్రామస్థులు మొద్దు సికిందర్ రెడ్డి, చీరాల రమేష్, మొద్దు సికిందర్ రెడ్డి, కావలి శ్రీను, మాడుగుల కృష్ణ, గుడిమల్ల చంద్రయ్య, మధుసూదన్ఎడ్డి, పున్నం రాము, వెదిరే రమణారెడ్డి, మార లక్ష్మణ్, కుమార్, సురేష్, సుంకరి ప్రవీణ్, భాస్కర్, పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, ఆలయ పూజారి వేణు తదితరులు ఉన్నారు.

IN THE COURT OF THE HON'BLE XI JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURTS, AT: SECUNDERABAD.
O.S.No. 109 OF 2025

Between:
RALLABANDI SITAMMA & 3 Others ....Plaintiffs
AND
1. All Concerned & 2 The Tahsildar, (MRO), Secunderabad, Hyderabad District, ..Defendants
To,
All Concerned ...Defendant No.1

Please take Notice that the Plaintiffs have filed above Suit to declare them as Legal Heirs of deceased Late. Rallabandi Balakrishna Kishore, S/o. Late R. Dakshina Murthy, and the Plaintiff No. 1, 2, 3 & 4 are the wife: Rallabandi Sitamma and three Children one Daughter Pusunuru Kiranmayee, and two Sons 1. Rallabandi Srikanth and 2. Rallabandi Venkata Satya Poornanand of Late: Rallabandi Balakrishna Kishore, S/o. Late R. Dakshina Murthy and to declare the Plaintiffs as the Legal Heirs of deceased person. The said above O.S.No. 109 of 2025 is posted to 05-03-2025, for your appearance. Therefore, all of you are hereby directed to appear before the Hon'ble Court either in person or through duly authorized Pleader on 05- 03-2025 at 10-30 a.m. without fail, as otherwise the case will be heard and decided on merits.

" BY ORDER OF THE COURT" Sd/- T. VINOD KUMAR, Advocate, Chamber Office: H.No. 43-173, Hanuman Nagar, Moula-Ali, yderabad, T.S.-500040.
Cell: 9347529078 Counsel for the Plaintiff No. 1 & 2

IN THE COURT OF THE HON'BLE XI JUNIOR CIVIL JUDGE, AT: SECUNDERABAD.
O.S.NO. 112 OF 2025

BETWEEN:
A.Mounikaand others. ...Plaintiff
And
The Mandal Revenue Officer/ Tahisildar Secunderabad and another ... Defendants

Please take notice that the plaintiffs herein have filed the above suit vide O.S.No.112 of 2025 for Declaration of Status to Declare the plaintiffs are legal Heirs of Late A. Laxmi Narayanan the file of Hon'ble XIJunior Civil Judge, at Secunderabad, and the same stands posted on 06.03.2025 for objections.If anyone has objections to grant legal heirs status in favor of plaintiffs are required to appear on the said date either in person or through your counsel at 10.30 a.m. before the above said Hon'ble Court. In case of fail to appear on the above said date, the matter will be decided ex-parte in absence

(BY ORDER OF THE COURT).
M/s Mohammed Salman
B.COM, LL.B, Advocates.
ADVOCATES AND ASSOCIATES

IN THE COURT OF THE HONOURABLE PRICIPLE JUNIOR CIVIL JUDGE,RANGA REDDY DISTRICT. AT: Hayathnagar
O.S.NO. 47 OF 2025

Between:-
1.Katta Kausalya,W/o. Late K Ramulu, Aged about: 50years, Occ: Housewife. 2. K R Ravi Kumar, S/o. Late K Ramulu, Aged about 40years, Occ: Housewife, 3. K Prema Latha, D/o. Late K Ramulu, aged about 38years, Occ: K Ramulu, 4. K Hema Latha, D/o. K Ramulu, Aged about: 35years, Occ: Private Employee, 5. K R Shyam Sunder Rao, S/o. Late K Ramulu, 1 to 5 are R/o H.No. 29-947, Vinayak Nagar, Lane No.17, Neredmet, Malkajgiri Mandal, MedchalMalkajgiri District - 500 056. ...PETITIONERS/PLAINTIFFS
AND
1.The Tahsildar, Abdullahpurmet Mandal, Ranga Reddy District at Hayathnagar.
2. All Concerned
...DEFENDANTS/RESPONDENTS

Take notice that the plaintiffs filedthe above suit for claim : suit for declaration-declare the plaintiffs as the absolute owners and possessors of suit schedule properties being the legal heirs of the deceased K RamuluvideO S No.47 of 2025. When it came up for consideration the Hon'ble Court was pleased to direct the plaintiff to issue service of notice through paper publication to you and posted the matter for appearance on18-02-2025 At 10.30 am. Before the above court either in person or through your counsel. If neither of the parties appear on the above date above court the matter will be heard as per law.

(BY ORDER OF THE COURT )
Kore Dinesh, (Advocate)
OFFICE: 29-1366, DEENDAYAL NAGAR, NEREDMET, MALKAJGIRI,
Mobile No.: 9533228222.

Rainbow Children's Hospital
It takes a lot to treat the little.

**RAINBOW CHILDREN'S MEDICARE LIMITED**
**CIN: L85110TG1998PLC029914**
Registered Office : 8-2-120/103/1, Survey No. 403, Road No.2, Banjara Hills, Hyderabad, Telangana-500034
Tel: +91 40 4969 2244, E-mail : companysecretary@rainbowhospitals.in

**EXTRACT OF UNAUDITED FINANCIAL RESULTS FOR THE QUARTER AND YEAR TO DATE ENDED 31 DECEMBER 2024**

( Rs. in Millions)

| Sl No. | Particulars | STANDALONE | | |
|---|---|---|---|---|
| | | Quarter Ended | | Year to Date Ended |
| | | 31/12/2024 | 31/12/2023 | 31/12/2024 |
| | | Unaudited | Unaudited | Unaudited |
| 1(a) | Revenue from Operations | 3,815.65 | 3,217.90 | 11,005.12 |
| 1(b) | Other Income | 128.48 | 82.41 | 350.54 |
| | **Total Income** | **3,944.13** | **3,300.31** | **11,355.66** |
| 2 | Net Profit for the period (before Tax, Exceptional and Extraordinary items) | 921.13 | 825.45 | 2,473.37 |
| 3 | Net Profit for the period before Tax (after Exceptional and Extraordinary items) | 921.13 | 825.45 | 2,473.37 |
| 4 | Net Profit for the period after Tax (after Exceptional and Extraordinary items) | 669.75 | 611.41 | 1,830.45 |
| 5 | Total Comprehensive Income for the period [comprising profit for the period (after tax) and Other Comprehensive Income (after tax)] | 632.30 | 612.70 | 1,799.43 |
| 6 | Paid up Equity Share Capital (Face value of Rs. 10 each) | 1,015.52 | 1,015.02 | 1,015.52 |
| 7 | Earnings per share (EPS) (of Rs. 10 each) (Not annualized) | | | |
| | a) Basic EPS (in Rs.) | 6.60 | 6.03 | 18.03 |
| | b) Diluted EPS (in Rs.) | 6.60 | 6.03 | 18.03 |

| Sl No. | Particulars | CONSOLIDATED | | |
|---|---|---|---|---|
| | | Quarter Ended | | Year to Date Ended |
| | | 31/12/2024 | 31/12/2023 | 31/12/2024 |
| | | Unaudited | Unaudited | Unaudited |
| 1(a) | Revenue from Operations | 3,980.82 | 3,359.58 | 11,457.59 |
| 1(b) | Other Income | 132.74 | 86.09 | 364.81 |
| | **Total Income** | **4,113.56** | **3,445.67** | **11,822.40** |
| 2 | Net Profit for the period (before Tax, Exceptional and Extraordinary items) | 943.27 | 847.65 | 2,530.32 |
| 3 | Net Profit for the period before Tax (after Exceptional and Extraordinary items) | 943.27 | 847.65 | 2,530.32 |
| 4 | Net Profit for the period after Tax (after Exceptional and Extraordinary items) | 689.41 | 625.73 | 1,876.74 |
| 5 | Total Comprehensive Income for the period [comprising profit for the period (after tax) and Other Comprehensive Income (after tax)] | 652.08 | 627.19 | 1,846.08 |
| 6 | Paid up Equity Share Capital (Face value of Rs. 10 each) | 1,015.52 | 1,015.02 | 1,015.52 |
| 7 | Earnings per share (EPS) (of Rs. 10 each) (Not annualized) | | | |
| | a) Basic EPS (in Rs.) | 6.76 | 6.12 | 18.43 |
| | b) Diluted EPS (in Rs.) | 6.76 | 6.12 | 18.43 |

**Notes:**
1 The above results were reviewed by the Audit Committee and approved by the Board of Directors at their respective meetings held on 09 February 2025.
2 The above is an extract of the detailed format of Quarterly/Year to date Financial Results filed with the Stock Exchanges under Regulation 33 of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015.
3 The full format of the Quarterly/Year to date Financial Results are available on the stock exchange websites, www.nseindia.com and www.bseindia.com and on the Company's website www.rainbowhospitals.in and can be accessed by the QR code provided below.

*for and on behalf of the Board of Directors of*
**Rainbow Children's Medicare Limited**
**Sd/-**
**Dr. Ramesh Kancharla**
Chairman and Managing Director
**DIN:** 00212270

**Date:** 09 February 2025
**Place:** Hyderabad

సూర్య
www.suryaa.com
మంగళవారం
11 ఫిబ్రవరి 2025

# వై జంక్షన్‌లో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ దిష్టిబొమ్మ దహనం

- పెట్టుబడిదారీ రాజ్యానికి దేశ ప్రతిష్ఠను తాకట్టు పెట్టిన మోడీ సిగ్గు చేటు
- భారతీయ పౌరులపై ట్రంప్ వైఖరికి మోదీ మౌనం వహించడం అప్రజాస్వామికం
- అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ భారతీయులకు క్షమాపణ చెప్పాలి
- ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్ష , కార్యదర్శులు వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్ర




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : అమెరికా నుండి 104 మంది భారతీయ పౌరులను బహిష్కరించడమే కాకుండా వారికి, సైనిక విమానంలో సంకెళ్లు వేసి పరిమిత కదలికతో సుదీర్ఘ ప్రయాణం చేయమని బలవంతం చేయడం మానవ గౌరవం మరియు ప్రాథమిక హక్కులను ఉల్లంఘించడమేనని, ఇటువంటి విధానాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు వలీ ఉల్లా ఖాద్రి , కల్లూరు ధర్మేంద్ర లు పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం హైదరాబాద్ జిల్లా కార్యదర్శి నెర్లకంటి శ్రీకాంత్ ఆధ్వర్యంలో హిమాయత్ నగర్ లోని సత్యనారాయణ రెడ్డి భవన్ నుండి వై జంక్షన్ కూడలి వరకు వినూత్న పద్ధతిలో చేతులకు సంకెళ్లు వేసుకొని, నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఫ్లెక్సీ ను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్ర లు మాట్లాడుతూ ... భారత పౌరులపై అమెరికా దుర్మార్గంగా వ్యవహరించడాన్ని అభ్యంతరం చెప్పడంలో మోడీ ప్రభుత్వం మౌనం వహించడం సిగ్గుచేటన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అమెరికా ముందు లొంగిపోయారని మండిపడ్డారు. మోదీ అమెరికా సందర్శించినప్పుడల్లా కోట్లాది రూపాయలు ప్రచారం కోసం ఖర్చు చేస్తారు. హౌడీ మోడీ', 'నమస్తే ట్రంప్' వంటి కార్యక్రమాల స్పాన్సర్లు 104 మంది భారతీయులు స్వదేశానికి పంపేందుకు గౌరవప్రదమైన ప్రయాణాన్ని ఏర్పాటు చేయలేకపోయారని ఎద్దేవ చేశారు. దౌత్యపరంగా మోదీ సర్కారు ఘోర వైఫల్యంగా భావించాల్సి ఉంటుందన్నారు. మరికొంతమంది భారతీయ వలసదారులను బహిష్కరించాలని భావిస్తున్నందున, భారత ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు ప్రభుత్వం వెంటనే అమెరికా అధికారులతో చర్చలు జరిపి బహిష్కరించబడిన వారికి న్యాయమైన చికిత్స అందించాలని మరియు విదేశాలలో ఉన్న భారతీయ పౌరుల హక్కులను కాపాడాలని వారు డిమాండ్ చేశారు. ఈ ఘటనపై ప్రజాస్వామ్య మరియు ప్రగతిశీల శక్తులు ఏకం కావాలని వారు పిలువునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీమాన్, హైదరాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహమూద్, ఉపాధ్యక్షుడు మాజీద్ అలీ ఖాన్, కళ్యాణ్, అనీల్ కుమార్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు మధు, సంజయ్ కుమార్, సుమన్, గణేష్, భాను ప్రకాష్, స్వామి, వేణు, రమేష్, చెట్టుకింది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# శుచి,శుభ్రత, నాణ్యతతోనే కస్టమర్ల ఆదరణ

## కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని సైనిక్ పురిలో సాయి యాదవ్, అపరంజి కుమార్ అనే నిరుద్యోగ యువకులు నూతనంగా ఏర్పాటు చేసుకున్న 'రా కాఫీ షాప్ ను ఆదివారం సాయంత్రం మౌలాలి డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీతశేఖర్ యాదవ్ ముఖ్య అతిథిగా హజరై ప్రారంభించారు. ఈ సంద ర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..శుచి, శుభ్రత పాటిస్తూ నాణ్యత పాటించినప్పుడే హోటల్ వ్యాపారానికి వినియోగదారుల ఆదరణ మెండుగా లభిస్తుందన్నారు. నిరుద్యోగ యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం వేచి చూడకుండా, ఇలా ఏదైనా వ్యాపారాన్ని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మీ వ్యాపారం దినదినాభివృఎద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ ఈ సందర్భంగా హోటల్ నిర్వా హకులకు, కార్పొరేటర్ శుభాభినందనలు తెలియజేశారు.

# కార్యాలయాలను సమర్థవంతంగా నిర్వహించాలి



హయత్ నగర్, మేజర్ న్యూస్: కార్యాలయాలను సమర్థవంతంగా నిర్వహించాలని ప్రభుత్వ పాలన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ గీత నాయక్ అన్నారు. సోమవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రభుత్వ పాలన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ప్రభుత్వ కార్యాలయ నిర్వహణ ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాల నిర్వహణ, మార్పులు, అవసరాలయం గురించి వివరించారు. కార్యక్రమంలో కళాశాల సూపరిండెంట్ ఏ.లావణ్య, కళాశాల వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వ పాలనా శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ గీత నాయక్, డాక్టర్ గంగాధర్ , డాక్టర్ వెంకటేశ్వర్లు, యాదగిరి రెడ్డి, డాక్టర్ నాగేంద్ర, డాక్టర్ రమాదేవి, శ్రీ మహమ్మద్, దుర్గా ప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా రాములోరి కల్యాణం

**వైభవంగా శ్రీ సీతారాముల వారి కల్యాణ మహోత్సవం**

**రాములోరి కి పట్టు వస్త్రాలు,ముత్యాల తలంబ్రాలు అందచేసిన పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ దంపతులు**





కూకట్ పల్లి మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని వివేకానంద నగర్ కాలనీ లో పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ దంపతులు, చంద్రశేఖర్ దంపతుల ఆధ్వర్యంలో పునర్వసు నక్షత్రం సందర్భంగా నిర్వహించిన శ్రీ సీతారాముల కల్యాణం మహోత్సవం పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను స్వామి వారికి కుటుంబ సభ్యులతో కలిసి అందజేశారు. ఈ కల్యాణం మహోత్సవం కార్యక్రమంలో పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ సతీమణి శ్యామల దేవి, కుమారుడు పృఎథ్వి గాంధీ, కోడలు భార్గవి, సురేష్ బాబు, అరుణ కుమారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ గాంధీ మాట్లాడుతూ శ్రీ సీతారాముల వారి కృఎపా కటాక్షాలతో ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండలని అన్నారు. స్వామి వారి కృఎపా ప్రజలందరి పై ఉంటుంది అని, పునర్వసు నక్షత్రం సందర్భంగా రాములోరి కల్యాణం కనుల పండుగగా, అంగరంగ వైభవంగా నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్, రాగం నాగేందర్ యాదవ్, ఉప్పలపాటి శ్రీకాంత్, నార్నె శ్రీనివాసరావు, మంజల రఘునాథ్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు, మాజీ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# హారన్ మోత మోగిస్తే వాహనాలు సీజ్

## -ఎస్ఆర్ నగర్ ట్రాఫిక్ ఇన్స్ పెక్టర్ సైదులు




అమీర్ పేట,మేజర్ న్యూస్:నిబంధనలకు విరుద్ధంగా హారన్ లను వాహనాలను బిగించి హారన్ మోత మోగిస్తే వాహనాలను సీజ్ చేస్తామని ఎస్ఆర్ నగర్ ట్రాఫిక్ ఇన్స్ పెక్టర్ సైదులు హెచ్చరించారు. ఈ మేరకు అటువంటి వాహనాలను గుర్తించి చర్యలు తీసుకునేందుకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించామన్నారు. అందులో భాగంగా పలు ప్రైవేటు బస్సులు,రవాణా,వాహనాలు, లారీలను గుర్తించి సీజ్ చేశామన్నారు. అంతేకాకుండా సదరు వాహనాలపై చలాన్లు విధించామని వెల్లడించారు. అలాగే తనిఖీల్లో భాగంగా వాహనాలకున్న బ్లాక్ ఫిల్ములు తొలగించామన్నారు. వాహనదారులు నిబంధనలను పాటించి స్వచ్ఛందంగా విపరీత శబ్దాలు చేసే సైలెన్సర్లు,వాహన అద్దాలకున్న బ్లాక్ ఫిల్ములను తొలగించాలని కోరారు. లేదంటే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. పరస్పర సహకారంతో కాలుష్యాన్ని నివారిద్దామని పిలువునిచ్చారు.

# బల్కంపేట ఎల్లమ్మ దేవస్థానం హుండీ లెక్కింపు

అమీర్ పేట,మేజర్ న్యూస్:అమీర్ పేట డివిజన్ పరిధిలోని బల్కంపేట ఎల్లమ్మ పోచమ్మ దేవస్థానం హుండీ లెక్కింపు కట్టుదిట్టమైన భద్రత మధ్య జరిగింది. డిసెంబరు 19, 2024 నుంచి ఫిబ్రవరి 10, 2025 వరకు హుండీల ద్వారా వచ్చిన ఆదాయాన్ని సోమవారం లెక్కించారు. ఈ విషయమై దేవాలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బి.కృఎష్ణ మాట్లాడుతూ అన్నదానం హుండీ రూ.1,41,923లు, సాధారణ హుండీల నుంచి రూ.56,21,238లు మొత్తం రూ.57,63,161లు వచ్చాయన్నారు. విదేశీ కరెన్సీలో అమెరికన్ డాలర్లు 1542, బ్రిటన్ పౌండ్లు 5, సింగపూర్ డాలర్లు 28,అస్ట్రేలియా డాలర్లు 30,సౌదీ రియాల్ లు 5 వచ్చాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ కె.సాయిబాబా గౌడ్,దేవాదాయ శాఖ సికింద్రాబాద్ ఇన్స్ పెక్టర్ పి.శ్రీదేవి,దేవస్థాన సిబ్బంది,భక్తులు,ఎస్ఆర్ నగర్ బ్రాంచ్ బ్యాంక్ ఆఫ్ భరోడా అధికారులు పాల్గొన్నారు.



# అధికారుల నిర్లక్ష్యంపై 'కార్పొరేటర్' ఆగ్రహం

**ఇంజనీరింగ్, శానిటేషన్ సమస్యలు పరిష్కారం కావడం లేదు**

**ప్రజావాణిలో...అధికారుల పని తీరుపై కార్పొరేటర్ శ్రవణ్ అసహనం**



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి డివిజన్ లో నెలకొన్న ఇంజనీరింగ్, శానిటే షన్ విభాగాలకు సంబంధించిన సమస్యల పరిష్కారంలో సంబంధిత అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం, పని తీరుపై కార్పొరేటర్ శ్రవణ్ కుమార్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. సకాలంలో జీతాలు, అలవెన్స్ లు తీసుకుంటున్న ఆయా విభాగాల అధికా రులు, ప్రజల సమస్యలను పరిష్కరించడం లోనూ, అభివృద్ధి పనులు చేయడంలోనూ అనాసక్తిని ప్రదర్శిస్తున్నారని తీవ్ర ఆగ్రహం వెలిబుచ్చారు. సోమవారం మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయంలో డీసీ రాజు అధ్యక్షత న ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హజరైన కార్పొరేటర్ ఇంజనీ రింగ్ పనులలో నిర్లక్ష్యాన్ని ఎండకట్టారు. ఇంజనీరింగ్ అధికారులు, డివిజన్ లలో చేపడుతున్న అభివృద్ధి పనులను ఎప్పటి కప్పుడు సమీక్షించడం లేదని, ప్రభుత్వం అధికారులకు ఓ కారు, దానికి పెట్రోల్ సదుపాయాలు కల్పించనప్పటికి ఎందుకు వాళ్ళు పని చేయటం లేదని ఆయన ప్రశ్నిం చారు. చెరువులలో రోజు రోజుకు గుర్రపు డెక్క విపరీతంగా పెరుగుతున్నప్పటికి సొంతంగా నిర్ణయం తీసుకుని, అధికారులు ఎందుకు తగిన చర్యలు తీసుకోవడం లేద న్నారు. ప్రతిసారి వచ్చి తాను, ఫిర్యాదు ఇస్తే తప్ప, ఎటువంటి చర్యలు తీసుకోరా..? అని కార్పొరేటర్ ప్రశ్నించారు. ఆనంద్ బాగ్ చౌర స్తాలో షీ టాయిలెట్స్ సంవత్సరాలు తరబడి నిరుపయోగంగా పడి ఉందని, దీనిలో చెత్త, చెదారం పెరిగి పోయి అపరిశుభ్రంగా దర్శన మిస్తున్నాయని తెలిపారు. తద్వారా దోమలు మరింత వృద్ధి చెందుతున్నాయని, ఇవి రోగా లకు నిలయంగా మారాయని, 'స్వచ్ఛ సర్వే క్షణ్' అంటూ హాడావిడి చేసే అధికారులు, జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలోని వీటి నిర్వహణ పట్ల ఎందుకు అశ్రద్ధ చూపుతున్నారన్నారు. ప్రజా ఆరోగ్యం పట్ల ఇదేనా మీరు చూపే శ్రద్ధ, చిత్తశుద్ధి అని ప్రశ్నించారు. శానిటైజషన్ అధికారులు పబ్లిక్ టాయిలెట్స్ నిర్వహణ పట్ల ఇకనైనా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. మల్కాజిగిరిలో అసలు ఫుడ్ ఇన్స్ పెక్టర్ ఉన్నారా..? అని ప్రశ్నించారు. మల్కాజిగిరిలో హెూటల్స్ లో నాణ్యత ప్రమా ణాలు అస్సలు పాటించడం లేదని, శుచి శుభ్రత కరువైందని ప్రజలు నుంచి తనకు ఫిర్యాదులు అందుతున్నాయని, గతంలో ఈ సమస్యలను తాను, అధికారుల దృష్టికి తీసు కుని వచ్చానని, వాటిపై ఇంత వరకు ఏం చర్యలు తీసుకున్నారో తెలపాలని కార్పొరేట ర్ కోరారు. కులగణన సర్వే చేసిన మహిళకు రూ.10,000/- ఇవ్వడానికి కార్యాలయాల చుట్టూ చెప్పులరిగేలా తిప్పిస్తున్నారన్నారు. లక్షల రూపాయల జీతాలు తీసుకునే అధికా రులు మాత్రం కూర్చున్న చోట నుంచి ఎందు కు కదలడం లేదని ఆయన ప్రశ్నించారు.

## విగ్రహ ధ్వజస్తంభ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి నియోజకవర్గం బాలాజీ నగర్ డివిజన్ పరిధిలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి విగ్రహ ప్రతిష్ట ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ లు వ్రతక పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బాబురావు, బాలాజీ నగర్ ప్రెసిడెంట్ డాక్టర్ వెంకట్ రావు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## 'కలర్స్ హెల్త్ కేర్ 2.0' ప్రారంభం - ఐశ్వర్య రాజేష్ సందడి



బంజారాహిల్స్,మేజర్ న్యూస్ : హైదరాబాద్, ఫిబ్రవరి 8, 2025: ప్రముఖ నటి ఐశ్వర్య రాజేష్ 'కలర్స్ హెల్త్ కేర్' బంజారాహిల్స్ బ్రాంచీలో సందడి చేసింది. 'కలర్స్ హెల్త్ కేర్ 2.0' యూనిట్‌ను ఘనంగా ప్రారంభించిన ఆమె, సంస్థ అందిస్తున్న ఆధునిక వైద్య సేవలను అభినందించింది. "సంక్రాంతికి వస్తున్నాం' మూవీ బ్లాక్‌బస్టర్ అయినట్లే, 'కలర్స్' కూడా ఆరోగ్య రంగంలో అదే విజయాన్ని అందుకోవాలి," అని ఆకాంక్షించింది. ఈ కార్యక్రమంలో కలర్స్ హెల్త్ కేర్ సీవోవో శివాజీ కూన, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాయుడు, మినర్వా హెూటల్స్ అధినేత ప్రభాకర్ రెడ్డి, సీబీఐటీ డైరెక్టర్ దివ్యారెడ్డి తదితరులు పాల్గొన్నారు. 'కలర్స్ హెల్త్ కేర్ 2.0' ఆధునిక టెక్నాలజీతో మరింత విస్తరించి దేశవ్యాప్తంగా 250 బ్రాంచీలను ప్రారంభించనుంది.

## క్యాలెండర్ ఆవిష్కరణ



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్ ఆధ్వర్యంలో,గాంధీనగర్ డివిజన్,అశోక్ నగర్ లో ఏర్పాటు చేసిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణను, ఓబీసీ మోర్చ జాతీయ అధ్యక్షులు, ఎం.పి డా. కె.లక్ష్మణ్ ముఖ్య అతిథిగా హాజరై,వారి చేతుల మీదుగా క్యాలెండర్ ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్ ,ఓబీసీ మోర్చ జాతీయ కార్యవర్గ సభ్యులు పూస రాజు,డివిజన్ అధ్యక్షులు వి.నవీన్ కుమార్ , సీనియర్ నాయకులు రత్న సాయి చంద్,శ్రీకాంత్, ఎం.ఉమేష్, శ్రీనివాస్,నర్సింహ,శ్రీనివాస్,ఆనంద్ రావు,యాదగిరి,నీరజ్, సంయుక్త రాణి, కృష్ణ వేణిలి తదితరులు పాల్గొన్నారు.

## నటుడు మురళీ మోహన్‌కు సత్కారం



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : క్రమశిక్షణ, అంకిత భావం సేవా దృక్పథం కల మురళీ మోహన్ నాన్న ఎన్ టి ఆర్ పేరిట బహుకరించే అవార్డ్ కు అన్నివిధాలా అర్హుడు అని నందమూరి రామ కృష్ణ అన్నారు సెంట్రల్ పార్క్ మై హెూం అవతార్ లో సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సాంస్కృతిక విభాగం ఆధ్వర్యంలో ఎన్ టి ఆర్ సినీ వజ్రోత్సవ సందర్భం గా ప్రముఖ నటుడు సినీ నిర్మాత మురళీ మోహన్ కు అలనాటి విఖ్యాత నటుడు నందమూరి తారక రామారావు పేరిట పురస్కార ప్రధాన సభ జరిగింది ముఖ్య అతిథిగా పాల్గొన్న నందమూరి రామ కృష్ణ మాట్లాడుతూ ఎన్ టి ఆర్ నటుడు ఉత్తమ చిత్రాల నిర్మాత అలాగే మురళీ మోహన్ కూడా నటుడు మంచి నిర్మాత అని చెప్పారు ఎన్ టి ఆర్ తెలుగు ప్రజల ఐక్యత కోసం కృషి చేశారని ఆయన అడుగు జాడల్లో తాము నడుస్తున్నాము అని తెలిపేరు మురళీ మోహన్ మాట్లాడుతూ ఎన్ టి ఆర్ తన అభిమాన ఆరాధ్య నటుడు అని ఆయన అవార్డ్ ను అయన కుమారుని నుంచి అందుకోవటం ఆనందం గా ఉంది అని తెలిపారు తొలుత సినీ జర్నలిస్ట్ ఏస్ వీ రామారావు రూపొందించిన విశ్వ విజేత ఎన్ టి ఆర్ జీవిత లఘు చిత్రాన్ని ప్రదర్శించారు ఈ సందర్భంగా డి ఎ మిత్రా,శ్రీ కాంత్ లు పాడిన ఎన్ టి ఆర్ సినిమాలలో నీ పాటలు ఆకట్టుకున్నాయి జె రాధా కృష్ణ , ప్రసాద్ ,రావు తదితరులు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆర్గనైజర్ రాధా క్రిష్ణ ఈ వేడుకను ఘమంగా నిర్వహించారు. సుదర్శన్ పాటలు బావున్నాయి. గాంధి యాంకరింగ్ బావుంది.

## ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికత చింతనతో మెలగాలి : వడ్డేపల్లి రాజేశ్వరరావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికత చింతనతో మెలగాలి అని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం బాలాజీ నగర్ డివిజన్ లో ఆర్యవైశ్య బస్తీ సంఘం ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత ఆలయ పున: ప్రారంభం, శ్రీ వాసవి మాత విగ్రహ మూర్తి ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంలో వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు ఆలయ నిర్వాకులు వేద బ్రాహ్మణ ఆశీర్వచనములతో ఘనంగా సన్మానించారు.

## వేసవి దృష్ట్యా మంచినీటికి అధిక ప్రాధాన్యత

**- వేగవంతంగా పనులు పూర్తయ్యేలా చర్యలు - కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి**



కర్మన్ ఘాట్,మేజర్ న్యూస్ : వేసవికాలంలో నీటి సమస్యను అధికమించేందుకు ప్రత్యేక ప్రణాళికలతో త్వరితగతిన పనులు పూర్తయ్యే విధంగా చర్యలు చేపడుతున్నట్లు చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి తెలిపారు. డివిజన్ పరిధిలో మారుతి నగర్ కాలనీ నందు 11 లక్షల 50 వేల నిధులతో త్రాగునీటి సరఫరా అభివృద్ధి పనులకు జలమండలి అధికారులతో సోమవారం శంకుస్థాపన చేసిన వంగా మధుసూదన్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో మంచినీటికి ఇబ్బంది లేకుండా ఎక్కడికక్కడ నూతన పైప్లైన్ నిర్మాణం చేపట్టామని ఇప్పటికే చాలా వరకు పనులు పూర్తయ్యాయని అలాగే డ్రైనేజ్ వ్యవస్థ మెరుగుపరిచేందుకు కూడా ఎన్నో చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ విధంగా ప్రజలకు కావలసిన రోడ్లు, డ్రైనేజ్, మంచినీటి పైప్లైన్ కొరకు అనునిత్యం పనులు జరుగుతున్నాయని, డివిజన్లో దాదాపు 90% పనులు పూర్తయ్యాయని మిగిలినవి కూడా అతి త్వరలోనే పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మారుతి నగర్ కాలనీ అధ్యక్షులు ఎం.రమేష్ కుమార్, మరియు కాలనీ సభ్యులు జి శ్రీనివాస్ రెడ్డి జనార్ధన్ రెడ్డి నవీన్ శివకుమార్ మురళీధర్ రెడ్డి ఖాదీర్ శంకర్ నాయక్ బలరాం రెడ్డి రాజు ఈశ్వరయ్య గౌడ్ బిజెపి సీనియర్ నాయకులు సుమిత్ సింగ్ వినోద్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ బిజెపి గెలుపులో కృషి చేసిన, ఓబీసీ జాతీయ మోర్చా అధ్యక్షులు డా. కే లక్ష్మణ్ ను సన్మానించిన, ప్రొ. యుద్ధవీర్ కట్ట



హైదరాబాద్ /మేజర్ న్యూస్ : ఢిల్లీలో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి పార్టీ ఘన విజయం కోసం తనవంతు గా కృషి చేసిన జాతీయ ఓబీసీ మోర్చా అధ్యక్షులు, డా. కే లక్ష్మణ్ ను, ఓబీసీ మేధావుల విభాగం రాష్ట అధ్యక్షులు. ప్రో. యుద్ధవీర్ ముదిరాజ్ కట్ట, డా. లక్ష్మణ్ ను ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా యుద్ధవీర్ మాట్లాడుతూ ఢిల్లీలో భారత జా ప్రభుత్వం ఏ ర్పాటులో బిజెపి నెత్రుత్వం లోని జాతీయ ఓబీసీ మోర్చా అధ్యక్షులు డా.కే లక్ష్మణ్ నాయకత్వం లో ఢిల్లీలోని ఓబీసీ సామాజిక వర్గాలను ఎకతాటిపై కి తీసుకొచ్చి వారిలో దేశ భక్తి, దేశంలో మోడీ నాయ కత్వంలో జరుగుతున్న అభివృద్ధి, పారిశ్రామిక పురోగమనం, 25 కోట్ల పేద ప్రజలు ఆర్ధికంగా ని లదొక్కుకుని, నేడు పేదరికం నుండి విముక్తులయిన విషయాలను ఢిల్లీ ప్రజలకు ఎన్నికల ప్రచారం లో భాగంగా వివరించడం జరి గిందని యుద్ధవీర్ గుర్తు చేశారు. ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి కేజ్రీ వాల్ లిక్కర్ స్కామ్, ప్రధాదానంగా ఎమ్మెల్సీ కవిత నాయకత్వంలో జరిగిన లిక్కర్ లాబీ యింగ్ ద్వారా వందల కోట్లు ఢిల్లీ ప్రజలు కోల్పోయిన అంశాన్ని అక్కడి ప్రజ లకు డా. లక్ష్మణ్ నాయకత్వంలో వివరించడం జరిగిందన్నారు. ఢిల్లీ గెలు పులో ఓబీసీ ల కృషి మరువలేనిదని బిజెపి అగ్ర నాయకత్వం సైతం కితాబు ఇవ్వడం ఓబీసీ సెల్ కు గర్వకారణమని ప్రో. యుద్ధవీర్ కట్ట ఆనందాన్ని వ్యక్తం చేశారు.

# జాతీయ ఇంధన భద్రత అరుదైన ఖనిజ సంపద అన్వేషణ

**● ఈఎస్సీఐలో రెండు రోజుల జాతీయ సదస్సు ● ముఖ్యఅతిథిగా హాజరైన ప్రొఫెసర్ డాక్టర్ శ్రీనివాస్**



హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): నాటికీ విద్యుత్ తరంగాలు, పరిశ్రమలు, రవాణా తదితర అనేక కాలుష్యాలు నుండి జీరో కార్బన్ ఫుట్ ప్రింట్ సాధించే దిశగా భారతదేశం పయనిస్తున్నదని, భూమి ఉపరితలం పైనున్న మినరల్స్ స్థానంలో సముద్రలోతుల్లో దాగిన క్రిటికల్ మినరల్స్ ను వెలికితీసే పనిలో నేషనల్ ఇనిస్టిట్యూట్ అఫ్ ఓషియన్ టెక్నాలజీ తదితర ప్రభుత్వ సంస్థలు జాతీయ ఇంధన భద్రత పనిచేస్తున్నాయని ఉస్మానియా యూనివర్సిటీ ఇంజనీరింగ్ విభాగం చైర్ ప్రొఫెసర్ డాక్టర్ శ్రీనివాస్ అన్నారు. నేషనల్ ఎనర్జీ సెక్యూటిటీ- ఎక్స్ ప్లోరేషన్ అండ్ మైనింగ్ ఆఫ్ క్రిటికల్ మినరల్స్ అండ్ ఎలిమెంట్స్ ( - ) పై గచ్చిబౌలి లోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ అఫ్ ఇండియా మైనింగ్ విభాగం ఏర్పాటు చేసిన రెండు రోజుల జాతీయ సదస్సు సోమవారం 10-2-2025 న ప్రారంభమైంది. ఈ సందర్భంగా హాజరైన డాక్టర్ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా ప్రసంగిస్తూ దేశ అభివృాఎద్ధిలో ఖనిజ సంపద ప్రధానమైనదని, భూమి ఉపరితలం పైని ఖనిజ సంపద కన్నా ఎన్నోరెట్లు విలువైన ఎక్కువ ఖనిజ సంపద సముద్రగర్భంలో దాగివుందన్నారు. టెక్నాలజీ ద్వారా మాత్రమే ఈ సంపదను పైకి తీయడం సాధ్యమవుతుందని, అతి సూక్ష్మంగా న్యానో పార్టికల్స్ మాదిరిగా కూడా వుండే కోబాల్ట్, కాపర్, లిథియం, నికెల్ తదితర సుమారు 24 రకాల క్రిటికల్ మినరల్స్ దేశ అభివృాఎద్ధిలో కీలకమైన ఖనిజ సంపద అన్నారు. అరుదైన ఖనిజ సంపదగా పేర్కొనబడిన లిథియం, నికెల్ లాంటివి విండ్ టర్బైన్లు, ఎలక్ట్రిక్ కార్లు, స్పేస్, న్యూక్లియర్ పవర్, , డిఫెన్స్ , టెలికమ్యూనికేషన్ హై-టెక్ ఎలక్ట్రానిక్స్ వంటి రంగాల్లో బాగా ఉపయోగిస్తున్నామని, అరుదైన ఖనిజాల అన్వేషణ మరియు గనుల తవ్వకంపై ఇలాంటి జాతీయ సదస్సులు నిర్వహించడం వలన నూతన ఆవిష్కరణలకు మార్గం ఏర్పడుతుందన్నారు. సమావేశంలో మరొక అతిథిగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విజిటింగ్ ఫ్యాకల్టీ డాక్టర్ యమునా సింగ్ మాట్లాడుతూ భారత కీర్తి ప్రతిష్టలను చాటే ఇస్రో లాంటి శాస్త్రతేత్తలతో పాటుగా పెరుగుతున్న భూతాపాన్ని తగ్గించాడనికి, జీరో కార్బన్ ఎమిషన్ సాధించే దిశలో ఇంజనీరింగ్ యువత ముందుకు రావాలన్నారు. భారతదేశం క్లీన్ ఎనర్జీ, గ్రీన్ ఎనర్జీ, రేనోవెబుల్ ఎనర్జీ తదితర లక్ష్యాలతో



పాటుగా క్రిటికల్ మినరల్స్ అన్వేషణపై కూడా ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్ లో ప్రాధాన్యతను వివరించడం జరిగిందన్నారు. జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా పూర్వ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ హరి సర్వోత్తమ్ మాట్లాడుతూ భారత్ సెమి కండక్టర్ హబ్ గా మారే రోజులు త్వరలోనే వస్తాయన్నారు. సముద్రలోతుల్లో విలువైన ఖనిజ సంపద దాగి ఉందని, మినరల్ ఇంజనీరింగ్ ద్వారా మాత్రమే ఈ సంపదను వెలికి తీయడం సాధ్యమవుతుందన్నారు. ఇందుకోసం నైపుణ్యత కలిగిన ఇంజనీరింగ్ విధానాలు అవసరమన్నారు. ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ అఫ్ ఇండియా డైరెక్టర్ డాక్టర్ జి. రామేశ్వర్ రావు మాట్లాడుతూ ... ఇండియా విజన్ లో ప్రధానమైన నేషనల్ మినరల్ పాలసీ ద్వారా క్లీన్ ఎనర్జీ, జీరో ఎమిషన్ వంటి కీలక అంశాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్లి చర్చలు, సమావేశాలు ద్వారా నెట్ జీరో కార్బన్ సాధించడమే లక్ష్యం గా పనిచేస్తున్నదన్నారు. ఇలాంటి జాతీయ సమావేశాల ద్వారా ఒక రోడ్ మ్యాప్ తయారవుతుదన్నారు. సెమినార్ నిర్వాహకులు, ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ అఫ్ ఇండియా మైనింగ్ డివిజన్ హెడ్ కె.జె. అమర్ నాథ్ మాట్లాడుతూ ఖనిజాలు అనేవి అనేక పరిశ్రమలకు మూలాధారమని, ఖనిజ సంపదకు మరొక ప్రత్యామ్నాయం లేదన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి కారణమైన ఖనిజ సంపద పరిశోధన, అన్వేషణ కోసం భారత ప్రభుత్వం రూపొందించిన క్రిటికల్ మినరల్స్ మిషన్ బలోపేతానికి జాతీయ సమావేశాలు అవసరముందన్నారు. సమావేశంలో పలు ఇంజనీరింగ్ కాలేజ్ విద్యార్థులు, ప్రొఫెసర్స్, అధికారులు పాల్గొన్నారు. కోల్ ఇండియా లిమిటెడ్, జాతీయ మినరల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ రెండు రోజులు ఈ జాతీయ సెమినార్ ను స్పాన్సర్ చేసింది.

# రైతుల సంక్షేమానికి బిఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో కృషి చేసింది

**● మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు ● కొడంగల్ రైతు ధర్నాకు కార్యకర్తలతో వెళ్లిన రంగారావు**

కూకట్ పల్లి మేజర్ న్యూస్, రైతుల సంక్షేమానికి బిఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో కృాఎషి చేసింది అని శేరిలింగంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు అన్నారు. బిఆర్ఎస్ పార్టీ కొడంగల్ నియోజకవర్గంలోని కోస్గి మండల చౌరస్తాలో మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో రైతు మహా ధర్నాకి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కలిసి మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రంగారావు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి సర్కారు తెలంగాణలోని 25 శాతం రైతులకు రుణమాఫీ ఇంకా జరుగలేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ.73వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన నియోజకవర్గంలో జరిగిన రైతు మహాధర్నాలో రైతులను చూస్తుంటే కొడంగల్ నియోజకవర్గ ప్రజలను మభ్యపెట్టి ఓట్లు వేయించుకొని ముఖ్యమంత్రి పీఠం ఎక్కారన్నారు. తన నియోజకవర్గం ప్రజలకే ఇచ్చిన వాగ్దానాలు రైతు బంధు, రైతు రుణమాఫీ, రైతు బీమా, ఇలాంటి పథకాలు ఏమి ఇవ్వలేదని విమర్శించారు. ఏ దరఖాస్తు లేకుండా 57 ఏళ్లకే ఆసరా పెన్షన్ ఇచ్చిన ఘనత కేసీఆర్దని గుర్తు చేశారు. ఎంత సేపు ప్రతిపక్షాలను తిట్టుడు..




కేసీఆర్ను తిట్టుడు తప్పా రేవంత్ రెడ్డికి పాలన చాత కాదని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎర్రబెల్లి సతీష్ రావు, వెముల ఆంజనేయులు, పర్వత సతీష్ కుమార్, పల్లవు బాబు, గౌని శ్రీనివాస్ సాగర్, సిల్వర్ మనీష్, జగదీష్, రాము, భాస్కర్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

# కనులపండువగా కళామయూరి
# 'మేఘన' కూచిపూడి నృత్య అరంగేట్రం..!



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్న్యూస్ : శ్రీసాయి నటరాజ కూచిపూడి డాన్స్అకాడమీ (ఈస్ట్మారేడ్పల్లి) ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో జి.మేఘన కూచిపూడి నాట్యఅరంగేట్రం కనులప ండువగా జరిగింది. కళాశ్రీ పి.రమాదేవి నృత్యగురువు. గోరుకంటి వెంకటేశం-మీనాల సుపుత్రి మేఘన.బీఎస్సీ (కంప్యూ టర్ సైన్స్)పూర్తి చేసింది మేఘన.తెలుగు విశ్వవిద్యాలయం నుండి కూచిపూడి లో సర్టిఫికేట్కోర్సు,డిప్లొమా, ఎంఏ (డిస్టిన్క్షన్ లో ఉత్తీర్ణత)పూర్తిచేసింది.జీ20 సదస్సు(న్యూఢిల్లీ)లో పాల్గొని తన నృత్య ప్రతిభను చాటుకుంది మేఘన.కర్ణాటక,కేరళ లో జరిగిన పలు పర్వదిన వేడుకల్లో పాల్గొని నృత్యప్రదర్శన ఇవ్వడం విశేషం!.ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు నిర్వహించిన పలు నృత్యపోటీల్లో పాల్గొని తన సత్తాచాటింది మేఘన. అవార్డులను, బిరుదులను పొందింది. 'కళామయూరి' అవార్డును అందుకుంది.గురువు వద్ద అంకితభావంతో నృత్యవిద్యనేర్చుకుని గురు సమక్షంలోనే కూచిపూడి నృత్య రంగప్రవేశం చేయడం విశేషం.పద్మశ్రీ ఉమామహేశ్వరి, నృత్యగురువు కళాక్రిష్ణ, భువనగిరి ఎమ్మెలే కే.అనిల్కుమార్ రెడ్డి, ఆర్.చంద్రమౌళి,సుధీర్రావు, డాక్టర్.విజయపాల్(తెలుగు విశ్వవిద్యాలయం) -అతిథులుగా పాల్గొని మేఘనను అభినందించారు. నృత్యగురువు డా.పి.రమాదేవి, ఐవీ రేణుకాప్రసాద్(మృ దంగం), కే.సాయికుమార్(వయోలిన్), ఉమావెంకటేశ్వర్లు(ఫ్లూట్), శ్రీధరాచార్య,మురళీకృష్ణ, సాయికుమార్(మేకప్), బస్వరాజు, సతీశ్కుమార్(ఫోటోగ్రఫీ)..తదితరులు ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేసారు. మహాగణపతి,సరసిజనభ సోదరి,వినతులు వింటివా యశోద, శంకర శ్రీగిరి, మాధవ మమవదేవ,తత్తర పడనేల, వైద్యానాథ భాగవతార్ థిల్లాన..తదితర సప్త(7)నృత్యాంశాలతో సమ్మోహన పరిచింది మేఘన!

## ప్రజాస్వామ్యంలో రాడికల్ మూమెంట్కు స్థానం లేదు
### విహెచ్పి



సోమాజిగూడ /మేజర్ న్యూస్ : చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకులు రంగరాజన్ గారిపై దాడిని విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ప్రచార ప్రసార ప్రముక్ పగుడాకుల బాలస్వామి తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్య దేశంలో దాడులు, దౌర్జన్యాలకు స్థానం లేదని పేర్కొన్నారు. రాడికల్ మూమెంట్ చెల్లదని హెచ్చరించారు. భారతీయ సంస్కృాఎతి సంప్రదాయాల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యము కల్పించి, అత్యంత క్రమశిక్షణతో దేవాలయాన్ని నిర్వహించడం రంగరాజన్ గారి ప్రత్యేకత అని వివరించారు. సమాజంలో అంటరానితనాన్ని తుడిచివేసేందుకు రంగరాజన్ గారు తీవ్రంగా కృాఎషి చేస్తున్నారని, ఇలాంటి సందర్భంలో వారిపై దాడికి పాల్పడటం అత్యంత హేయమని ఆందోళన వ్యక్తం చేశారు. దాడికి పాల్పడిన దుండగులను చట్టపరంగా శిక్షించాలని బాలస్వామి డిమాండ్ చేశారు. ధర్మం కోసం పనిచేసే సంఘాలు, సంస్థలు చట్టానికి లోబడే పనిచేయాలని.. అప్పుడే రామరాజ్యం సిద్ధిస్తుందని అభిప్రాయపడ్డారు. దుండగులను చట్టపరంగా శిక్షించి, రంగరాజన్ గారికి ప్రత్యేక రక్షణ కల్పించాలని తెలంగాణ ప్రభుత్వాన్ని సోమవారం ఆయన ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు.

## అర్చకుడు రంగరాజన్పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకుడు రంగరాజన్ పై దాడి చేసిన వారిని అత్యంత కఠినంగా శిక్షించాలని ఓబీసీ మోర్చా సెంట్రల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కేశ బోయిన శ్రీధర్ డిమాండ్ చేశారు. ఈ దుశ్చర్యను అత్యంత దుర్మార్గమైన, అనైతికమైన చర్యగా ఆయన అభివర్ణించారు. ఈ దాడి ద్వారా దైవ సేవలో నిమగ్నమైన రంగరాజన్ కుటుంబం భయాందోళనలు చెందే అవకాశం ఉన్నదని అన్నారు. ఈ ఘటన ద్వారా రాష్ట్రంలో శాంతి భద్రతలు, ప్రజా రక్షణ వ్యవస్థలు తీవ్రంగా దిగజారిపోతున్నట్టు నిరూపితం అయ్యాయని ఆవేదన చెందారు. ఇలాంటి దాడులు ఎవరు చేసినా, ఏ సంస్థ జరిపిన ఉపేక్షించకూడదని ఆగ్రహించారు. భవిష్యత్తులో ఇలాంటి దుర్మార్గ ఘటనలు మరల జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. చట్టాలను పటిష్టపరిచి కఠినంగా అమలు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## తమ సోదరీ వివాహానికి రావాలని ఎమ్మెల్యే 'మర్రి' కి..'గౌలీకర్ బ్రదర్స్' ఆహ్వానం..




మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఈ నెల 19 వ తేదీన చక్రిపురం క్రాస్ రోడ్ లోని శ్రీ కృాఎష్ణ కన్వెన్షన్ లో జరగనున్న తమ సోదరి శ్రేయ- జయకుమార్ ల వివాహామహోత్సవానికి హజరు కావాలని మౌలాలి డివిజన్ బీఆర్ఎ స్ సీనియర్ నేతలు గౌలీకర్ శైలేంధర్, గౌలీకర్ దినేష్ కుమార్ లు ఆహ్వానించారు. ఈ మేరకు సోమవారం వారు, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని తన క్యాంపు కార్యాలయంలో కలిసి పెండ్లిపత్రికను అంద జేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీని యర్ నాయకులు అమీనుద్దీన్, నవాబ్ తదితరులు పాల్గొన్నారు.

# క్లియర్ ప్రీమియం వాటర్ 38వ జాతీయ క్రీడలకు అధికారిక హైడ్రేషన్ భాగస్వామి




హైదరాబాద్, మేజర్ న్యూస్: 2025 జనవరి 28 నుంచి ఫిబ్రవరి 14 వరకు ఉత్తరాఖండ్ లో జరుగుతున్న 38వ జాతీయ క్రీడలకు క్లియర్ ప్రీమియం వాటర్ ను అధికారిక భాగస్వామిగా నియమించారు. డెహ్రాడూన్ లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో ప్రధాని నరేంద్ర మోడీ ఈ క్రీడలను ప్రారంభించగా, ఉత్తరాఖండ్ క్రీడా మంత్రి రేఖా ఆర్య, ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి, భారత ఒలింపిక్ సంఘం అధ్యక్షురాలు పిటి ఉష తదితరులు పాల్గొన్నారు.పర్యావరణ సుస్థిరత దిశగా ఒక మార్గదర్శక చర్యగా,క్లియర్ ప్రీమియం వాటర్ ఈ ఈవెంట్ కోసం భారతదేశపు మొదటి 100% ఆర్పిఇటి బాటిల్ శ్రేణిని ప్రవేశపెట్టింది. ఈ చొరవ గేమ్స్ యొక్క "గ్రీన్ గేమ్స్" నినాదానికి అనుగుణంగా ఉంటుంది, పర్యావరణ అనుకూల పద్ధతులకు ప్రాధాన్యత ఇస్తుంది. వినియోగించిన తరువాత, ఈ బాటిళ్లను సేకరించి బెంచీలు వంటి క్రియాత్మక వస్తువులుగా పునర్నిర్మిస్తారు, వీటిని ఉత్తరాఖండ్ అంతటా ఏర్పాటు చేస్తారు, ప్రతి బాటిల్ పచ్చని భవిష్యత్తుకు దోహదం చేస్తుంది. ఈ "డ్రింక్, డిస్పోజ్, ట్రాన్స్ఫార్మ్" చక్రం క్లియర్ యొక్క కొనసాగుతున్న సుస్థిరత ప్రచారానికి కేంద్రంగా ఉంది, పర్యావరణ ప్రభావాన్ని తగ్గించడానికి నిబద్ధతను ప్రదర్శిస్తుంది. ఈ చొరవ అథ్లెట్లు పాల్గొనేవారికి ఆర్ద్రీకరణను అందించడమే కాకుండా భారతదేశంలో పెద్ద ఎత్తున క్రీడాఈవెంట్ల లో స్థిరమైన అభ్యాసాలకు కొత్త ప్రమాణాన్ని ఏర్పరుస్తుంది. క్లియర్ ప్రీమియం వాటర్ ఫౌండర్ ,సీఈఓ నయన్ షా మాట్లాడుతూ ,38వ జాతీయ క్రీడలతో మా భాగస్వామ్యం ఆర్ద్రీకరణకు మించినది, ఇది క్రీడలలో సుస్థిరత కోసం కొత్త ప్రమాణాలకు మార్గదర్శకంగా ఉంటుంది.

మా 100% ఆర్పిఇటి బాటిళ్లతో, మేము బాధ్యతా యుతమైన ఆర్ద్రీకరణ పరిష్కారాన్ని అందించడమే కాకుండా, ఉపయోగించిన ప్రతి బాటిల్ ను సమాజానికి అర్థవంతమైనదిగా పునర్నిర్మించేలా చూస్తున్నాము.'డ్రింక్, డిస్పోజ్, ట్రాన్స్ఫార్మ్' చొరవ ఒక వృత్తాకార ఆర్థిక వ్యవస్థను సృష్టించాలనే మా నిబద్ధతను ప్రతిబింబిస్తుంది, ఇక్కడ వ్యర్థాలను నిర్వహించడమే కాకుండా కొత్త జీవితాన్ని ఇస్తుంది..ఈ సహకారం ద్వారా, సుస్థిరత పనితీరు కలిసి వెళ్లగలవని రుజువు చేస్తూ, పర్యావరణ స్పృహతో కూడిన ఎంపికలను స్వీకరించడానికి పరిశ్రమలు, సంఘటనలు వ్యక్తులను ప్రేరేపించాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నాము.

# ఏఐ ఆధారిత 'జెడ్ ఇంటర్వ్యూ ఏఐ' ఆవిష్కరణ - నియామక ప్రక్రియలో విప్లవాత్మక మార్పు



బంజారాహిల్స్,మేజర్ న్యూస్ : రిక్తం గ్రూప్ అభివృద్ధి చేసిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత ప్లాట్‌ఫారమ్ 'జెడ్ఇంటర్వ్యూఏఐ' నియామక ప్రక్రియలో ఆటోమేటెడ్ ఇంటర్వ్యూల ద్వారా సమయాన్ని, వనరులను ఆదా చేస్తూ, సమగ్రమైన నిష్పాక్షిక మూల్యాంకనాన్ని అందించనుంది.ఈ కొత్త ప్లాట్‌ఫారమ్ ఇప్పటికే 2 లక్షల అమెరికన్ డాలర్ల (సుమారు రూ. 1.65 కోట్లు) సీడ్ ఫండింగ్ పొందింది. జూన్ 2024లో సాఫ్ట్ లాంచ్ తర్వాత వేగంగా విస్తరించిన జెడ్ఇంటర్వ్యూఏఐ, ప్రతి నెలా వేలాది ఏఐ ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది. ఇది 15 భాషల్లో ఇంటర్వ్యూలు నిర్వహించగలదని, అభ్యర్థులు 24/7 అందుబాటులో ఉండే ఇంటర్వ్యూ సదుపాయాన్ని ఉపయోగించుకోవచ్చని సంస్థ సీఈవో సిద్ధరామ్ శింగశెట్టి తెలిపారు.

# విమాన భద్రతలో ట్రాఫిక్.. మానవ తప్పిదాలే ముఖ్యమైన సమస్యలు

## ఆతిథ్య ఉపన్యాసంలో పేర్కొన్న ఐఐటీ హైదరాబాద్ సాంకేతిక అధికారి డాక్టర్ ఎం.వి. సత్యానంద్



హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి : విమాన యాన భద్రతలో పెరుగుతున్న విమాన ట్రాఫిక్, మానవ తప్పిదాలు, ప్రమాదాల ప్రాబల్యం వంటి ముఖ్యమైన సమస్యలు కీలక భూమిక పోషిస్తున్నాయని, వాటిని అధిగమించేలా మనం సాంకేతికను అభివృద్ధి చేసుకోవాలని ఐఐటీ హైదరాబాదులోని టిహాన్ లో విశిష్ట సాంకేతిక అధికారి డాక్టర్ వెంకట సత్యానంద్ ముట్నూరి అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని ఏరోస్పేస్ విభాగం ఆధ్వర్యంలో 'ఎయిర్ క్రాఫ్ట్ స్ట్రక్చరల్ సిస్టమ్ హెల్త్ మేనేజ్మెంట్, అడ్వాన్స్ డ్ ఎయిర్ మొబిలిటీ' అనే అంశంపై సోమవారం ఆయన ఆతిథ్య ఉపన్యాసం చేశారు. తక్కువ, అధిక ఎత్తులో ఉన్న ఎయిర్ స్పేస్ ఆపరేషన్ లకు సంబంధించిన డయాగ్నస్టిక్స్,ప్రోగ్నో స్టిక్స్ పద్ధతుల పై విలువైన అంతర్దృష్టులను అదించారు. ఆయా సవాళ్లను అధిగమించడానికి వినూత్న పరిష్కారాల అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు.ఎయిర్ క్రాఫ్ట్ స్ట్రక్చరల్ హెల్త్ మేనేజ్మెంట్, ఎయిర్ క్రాఫ్ట్ సిస్టమ్ హెల్త్ మేనేజ్మెంట్, ఎయిర్ ట్రాఫిక్, అర్బన్ ఎయిర్ మొబిలిటీ,అడ్వాన్స్ డ్ ఎయిర్ మొబిలిటీ వంటి కీలక రంగాలను డాక్టర్ మట్నూరి విశదీకరించారు. అత్యంత సరళేతర విమానాల అప్సెట్ ప్రవర్తనను



సంగ్రహించడం, నిజ సమజంలో ప్రమాద ప్రాంతాలను అంచనా వేయడం వంటి సమర్థవంతమైన ఎయిర్ ట్రాఫిక్ నిర్వహణకు చాలా అవసరమని ఆయన స్పష్టీకరించారు. విజయవాడలో ఇటీవల సంభవించిన ఆకస్మిక వరదలు,అందులో డ్రోన్లు పోషించిన పాత్ర, వాటి విజయాలు, పరిమితులు, స్వయం ప్రతిపత్తి సాంకేతికతల ప్రభావాన్ని ప్రదర్శించడం వంటి ఆకర్షణీయమైన కేస్ స్టడీలను ఆయన విద్యార్థులతో పంచుకున్నారు. 'డేటా ఉన్నప్పుడు, కృత్రిమ మేధస్సు ఉంటుందని, సమాచార యుగంలో, మీరు ఏ డేటాను ఉత్పత్తి చేయబోతున్నారు?'అనే ఆలోచింపజేసే ప్రశ్నతో డాక్టర్ ముట్నూరి తన ఉపన్యాసాన్ని ముగించారు .తొలుత, ఏరోస్పేస్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ ఎండీ అక్తర్ ఖాన్ అతిథిని స్వాగతించి ,ఇతర అధ్యాపకులతో కలిసి సత్కరించారు. డాక్టర్ నికుల్ జాని ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేయగా,మాజీ విభాగాధిపతి డాక్టర్ వి.హిమబిందు వందన సమర్పణతో ముగిసింది.

# ఘనంగా శ్రీ జయజ్యోతి సిమెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ 30వ మైన్స్ ఎన్విరాన్ మెంట్ ,మినరల్ కన్జర్వేషన్ వీక్ ముగింపు కార్యక్రమం




ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : మై హోం ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ గ్రూప్ కు చెందిన శ్రీ జయజ్యోతి సిమెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ - ఎస్.జె.సి.పి.ఎల్ 30వ మైన్స్ ఎన్విరాన్ మెంట్ , మినరల్ కన్జర్వేషన్ వీక్ ముగింపు కార్యక్రమం విజయవంతంగా జరిగింది. మైన్స్ ఎన్విరాన్ మెంట్ %డ% మినరల్ కన్జర్వేషన్ కౌన్సిల్ సహకారంతో ప్రోగ్రాంను నిర్వహించారు. శంషాబాద్ లోని మల్లిక కన్వెన్షన్ హాల్ వేదికగా ఈవెంట్ ను చేపట్టారు. పి.ఎన్ శర్మ (కంట్రోలర్ జనరల్ - ఇన్ ఛార్జ్, ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్, నాగ్ పూర్) దీనికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జయకృష్ణ బాబు (కంట్రోలర్ ఆఫ్ మైన్స్ (ఎస్.జెడ్), ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్, బెంగళూరు), వి.ఎస్ నారంగ్ (డైరెక్టర్ - టెక్నికల్, మై హోం ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్), చంద్రశేఖర్ పాండే (డైరెక్టర్ - ఆపరేషన్స్, మై హోం ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్), బి.సి గురివి రెడ్డి (ఛైర్మన్ ఎంఈ %డ% ఎంసీ 2024-25 %డ% సీనియర్ వైస్ ప్రెసిడెంట్ - వర్క్స్, ఎస్.జె.సి.పి.ఎల్) ఇందులో పాల్గొన్నారు. వీరితో పాటు ఇ. వాసుదేవన్ (కన్వీనర్ ఎం, ఎంసీ 2024-25, జనరల్ మేనేజర్ - మైన్స్, ఎస్.జె.సి.పి.ఎల్), దర్శన్ దీప్ భరద్వాజ్ (కో-పాట్రన్ ఎంఈ %డ% ఎంసీ 2024-25, డీసీఓఎం (ఐ సి), విజయవాడ రీజియన్), రామ్ కిషన్ (పాట్రన్ ఎంఈ %డ% ఎంసీ 2024-25, డీసీఓఎం (ఐ సి), హైదరాబాద్ రీజియన్) తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమంలో భాగంగా పర్యావరణానికి సంబంధించిన ప్రతిజ్ఞ చేశారు. పలు స్టాల్స్ ను ప్రదర్శించారు. అనంతరం ప్రముఖులు ప్రసంగించారు. ఎస్.జె.సి.పి.ఎల్ అందిస్తున్న సేవలను వివరించారు. ఆ తర్వాత వివిధ కేటగిరీల్లో బహుమతుల ప్రదానోత్సవం జరిగింది. వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను ఆకట్టుకున్నాయి.

# చాలా కాలం నుంచి ఉన్న గ్రాఫ్ట్-వర్సెస్-హోస్ట్ వ్యాధి (సి.జి.వి.హెచ్.డి) ఉన్న రోగుల చికిత్స కోసం సనోఫీ బ్రేక్ త్రూ థెరపీ రెజురాక్‌కు భారత్‌లో ఆమోదం

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్,: సనోఫి హెల్త్కేర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ భారతదేశంలో రెజురాక్ (బెలుమోసుడిల్ మాత్రలు) కోసం మార్కెటింగ్ అనుమతి పొందినట్లు ప్రకటించింది. ఫైబ్రోసిస్ వంటి చికిత్స చేయడం కష్టమైన సమస్యలతో సహా మునుపటి రెండు వరుస చికిత్సలు విఫలమైన తరువాత ప్రపంచవ్యాప్తంగా (12 సంవత్సరాలు మరియు అంతకంటే ఎక్కువ వయస్సు) వేలాది మంది సి జివిహెచ్ డి రోగులకు రెజురాక్ఎ ఒక కొత్త, ఉత్తమ-తరగతి చికిత్సా నమూనాను సూచిస్తుంది. రాక్ స్టార్ ట్రయల్ లోని భద్రత మరియు సమర్థత ఫలితాల ఆధారంగా రెజురాక్యు ఎస్ ఎఫ్ డి ఎ (2021 లో) మరియు భారతదేశంలో సిడిఎస్సిఓ (2024 లో) ఆమోదించింది రాక్ స్టార్ అనేది దైహిక చికిత్స యొక్క రెండు నుండి ఐదు ముందు వరుసలను పొందిన సిజివిహెచ్ డి ఉన్న రోగులలో రెజురాక్ యొక్క యాదృచ్ఛిక, ఓపెన్-లేబుల్, బహుళ కేంద్రాలలో నిర్వహించే పివోటల్ ట్రయల్. రోజుకు ఒకసారి (నోటి ద్వారా) ఇవ్వబడిన రెజురాక్ 200 మి.గ్రా మొత్తం ప్రతిస్పందన రేటు (ఓఆర్ఆర్) 74% పొందింది మరియు సిజివిహెచ్ డి యొక్క స్పెక్ట్రం అంతటా బలమైన మరియు మంచి ప్రతిస్పందనలను చూపించింది. కార్టికోస్టెరాయిడ్స్ లేదా ఇతర ఇమ్యునోసప్రెసెంట్ మందులను స్వీకరించే ముదిరిన సిజివిహెచ్ డి ఉన్న రోగులలో ఆశించిన వాటికి అనుగుణంగా ప్రతికూల సంఘటనలు ఉండటంతో ఇది సురక్షితమైనది మరియు బాగా సహించగల మందు. రోడోల్ఫో ఫ్రోస్జ్ మేనేజింగ్ డైరెక్టర్, సనోఫీ ఇండియా లిమిటెడ్ సిజివిహెచ్ డి తో బాధపడేవారి రోజువారీ పనులపై చాలా బలహీనపరిచే ప్రభావాన్ని చూపుతుంది. దీనితో బాధపడేవారికి చికిత్స ఆప్షన్ లు కూడా చాలా పరిమితంగా ఉన్నాయి. ఈ మైలురాయి మారుతున్న పర్యావరణ వ్యవస్థలో తీర్చబడని వైద్య అవసరాలను పరిష్కరించడానికి మరియు ఈ తీవ్రమైన పరిస్థితి ఉన్న రోగులకు బ్రేక్ త్రూ చికిత్సలను అందించడంలో మాకున్నఅంకితభావాన్ని ప్రతిబింబిస్తుంది. రెజురాక్ ను పరిచయం చేయడం ఇమ్యునాలజీ మరియు ట్రాన్స్ప్లాంట్ కేర్ రంగంలో భారతదేశంలో సనోఫీ లీడర్ షిప్ ని బలపరుస్తుంది. ముదిరిన గ్రాఫ్ట్-వర్సెస్-హోస్ట్ వ్యాధి గురించి సిజివిహెచ్డి అనేది అల్లోజెనిక్ స్టెమ్ కణాల మార్పిడి తరువాత సంభవించే సమస్య, ఫలితంగా గణనీయమైన అనారోగ్యం మరియు మరణాలు కూడా సంభవిస్తాయి.

సిజివిహెచ్డిలో, మార్పిడి చేయబడిన రోగనిరోధక కణాలు (గ్రాఫ్ట్) రోగి యొక్క కణాలపై (హోస్ట్ పై) దాడి చేస్తాయి, ఇది చర్మం, నోరు, కన్ను, కీళ్ళు, కాలేయం, ఊపిరితిత్తులు, అన్నవాహిక మరియు జీర్ణశయాంతర ప్రేగులతో సహా బహుళ కణజాలాలలో వాపు మరియు ఫైబ్రోసిస్ కి దారితీస్తుంది. రెజురాక్ భారతదేశం అంతటా రోగులకు అందుబాటులో ఉండేలా చూడటానికి ఆరోగ్య సంరక్షణ నిపుణులు మరియు భాగస్వాములతో కలిసి పనిచేయడానికి సనోఫీ కట్టుబడి ఉంది.. భారతదేశంలో సనోఫీ దాదాపు ఏడు దశాబ్దాలుగా భారత్ లో ఉన్న, సనోఫీ ఆరోగ్యాన్ని ప్రోత్సహించడంలో నిబద్ధతతో కస్టమర్ లు, వాటాదారుల నమ్మకాన్ని సంపాదించింది. సనోఫి ప్రజల జీవితాలను మెరుగుపరచడానికి సైన్స్ యొక్క అద్భుతాలను సాధించడం వలన, ఇది వ్యాక్సిన్ లతో నివారణ నుండి ఆరోగ్యం, చికిత్స, రోగికి మద్దతు అందించడం మరియు సామర్థ్యం పెంచడం వరకు మొత్తం ఆరోగ్య స్పెక్ట్రమ్ లోని అన్ని విషయాల్లో నిమగ్నమై ఉంది. సనోఫీ యొక్క ఇండియా చారిటబుల్ యాక్సెస్ ప్రోగ్రామ్ (ఇన్యాప్) లైసోసోమల్ స్టోరేజ్ వ్యాధులతో బాధపడుతున్న ప్రజలకు ఉచిత చికిత్సను అందిస్తూ దేశంలో చాలా కాలం నుంచి నడుస్తున్న మానవతా కార్యక్రమం. సనోఫీ భారతదేశంలో క్లినికల్ ట్రయల్స్ నిర్వహిస్తుంది, తద్వారా దేశం కంపెనీ యొక్క గ్లోబల్ పైప్లైన్ నుండి కొత్త కొత్త వాటిని త్వరగా యాక్సెస్ చేయగలదు. గోవాలోని సనోఫీ ఇండియా యొక్క ప్రపంచ స్థాయి తయారీ కేంద్రం భారతదేశం మరియు 60+ ఇతర దేశాల ప్రజల కోసం ఉత్పత్తి చేస్తుంది. సనోఫీ తన నాలుగు గ్లోబల్ టాలెంట్ హబ్ లలో ఒకదాన్ని భారతదేశంలోని హైదరాబాద్ లో కలిగి ఉంది.

# చిత్రం ప్రారంభోత్సవం





లంకాపురంలో రావణకాష్టం -చిత్రం ప్రారంభోత్సవం త్యాగరాయగానసభలో జరిగింది. ప్రొడ్యూసర్ డాక్టర్ మాదాల నాగూర్.ఎంఎఫ్‌సీసీ ఐడీ కార్డు ఉన్నవారినే ఈ చిత్రంలో నటీనటులుగా తీసుకోవడం విశేషం-**ముషీరాబాద్,మేజర్‌న్యూస్**

# ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి: ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్ పల్లి మేజర్ న్యూస్, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నట్లు కూకట్ పల్లి నియోజకవర్గం శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు పేర్కొన్నారు. సోమ వారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంపు కార్యాలయంలో ఇంజనీరింగ్, హార్టికల్చర్, ఎలక్ట్రికల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో స్మశాన వాటికలన్ని అరువై శాతం పనులు చేశామన్నారు. అదేవిధంగా అన్ని స్మశాన వాటికల్లో మిగిలిన పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఇంకా నిధులు కావాలంటే అంచనాలు తయారు చేసి అందజేయాలని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రములో కార్పొరేటర్లు ముద్దం నరసింహా యాదవ్, ఆవుల రవీందర్ రెడ్డి, జూపల్లి సత్యనారాయణ, యం. సబిహా గౌసుద్దీన్, మాజీ కార్పొరేటర్లు పగడాల బాబురావు, తూము శ్రావణ్ కుమార్, ఇంజనీరింగ్ అధికారులు ఎస్ సి చిన్న రెడ్డి, ఈఈ గోవర్ధన్, శ్రీనివాస్, డిఈ లు , ఎ.ఈ లు, హార్టికల్చర్, ఎలక్ట్రికల్ అధికారులు పాల్గొన్నారు



# ఒక్కో ఫోటో వెనుక ఓ కథ ఉంటుంది : డాక్టర్ కోట నీలిమ



అమీర్ పేట,మేజర్ న్యూస్:ఒక్కో ఫోటో వెనుక ఓ కథ ఉంటుందని ప్రముఖ రచయిత్ర, కళాకారిణి,సనత్ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి డాక్టర్ కోట నీలిమ అన్నారు.తెలంగాణ ఫోటోగ్రాఫిక్ సొసైటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ స్టేట్ ఆర్ట్ గ్యాలరీలో జరిగిన గాలేరియా 2025ప్రదర్శనకు ముఖ్య ఆహ్వానితులుగా సోమవారం హాజరయ్యారు.ఈ సందర్భంగా కోట నీలిమ మాట్లాడుతూ ప్రతి చిత్రానికి మనసును కదిలించే శక్తి ఉంటుందన్నారు. ఫోటోగ్రఫీ కేవలం కళ మాత్రమే కాదన్నారు. దానికి సమాజాన్ని మార్చే గొప్ప శక్తి ఉందన్నారు.ఫోటోగ్రఫీ ద్వారా సంస్కృఎతి పరిరక్షణ,చరిత్ర డాక్యుమెంటేషన్, సామాజిక మార్పుకు నాంది పలకవచ్చున్నారు.ప్రదర్శనలో ఆచార సంప్రదాయాలు,ప్రకృఎతి,సమకాలీన సామాజిక సమస్యలు వంటి విభిన్న అంశాలను ప్రదర్శించే అద్భుత చిత్రాలు ప్రదర్శిం చబడుతున్నా యన్నారు.హైదరాబాద్ కళా ప్రేమికులు,విద్యార్థులు, ఫోటోగ్రఫీ అభిమానం కలిగిన ప్రతి ఒక్కరూ ఈ ప్రదర్శనను సందర్శించి ఆస్వాదించాలని కోరారు.ప్రదర్శనలో భాగస్వాములైన ఫోటోగ్రాఫర్లను అభినందించారు.నిర్వాహకులు మాట్లాడుతూ నేడు సాయంత్రం 5 గంటల వరకు ప్రదర్శన జరుగుతుందని వెల్లడించారు.ఫొటోగ్రఫీ ప్రేమికులు, కళాభిమానులు మరియు యువ ప్రతిభావంతులు తప్పకుండా సందర్శించాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఫోటోగ్రఫీ సొసైటీ అధ్యక్షుడు వీవీఎస్ శర్మ, కార్యదర్శి ప్రశాంత్ మంచికంటి,సత్యప్రసాద్,హరీశ్,కృఎష్ణన్ కల్పత్ తదితరులు పాల్గొన్నారు.

# కులగణన వివరాలు ప్రభుత్వ వెబ్ సైట్‌లో పొందుపరచాలి

- కులగణన అణాగారిన వర్గాల అబివృద్ధికి పునాది కావాలి
- గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు
- అంబాల నారాయణ



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :కుల గణన అణాగారిన వర్గాల అబివృఎద్ధి కి పునాదిగా నిలవాలని కులాల కుమ్ములాట కాకుడదని గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు అంబాల నారాయణ గౌడ్ అన్నారు. ఈ వివరాలను ప్రభుత్వ వెబ్ సైట్ లో పొందుపరచాలని తెలిపారు. దేశంలోనే ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణన పైన వస్తున్న అబియోగాలు, ఆరోపణలను ప్రజలకు నివృఎత్తి చేయాలని కోరారు. రాష్ట్రంలో ఏ కుల జనభా ఎంతో తెలిపే వివరణ పట్టిక విడుదల చేసి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. బడుగు అణగారిన వర్గాల ఆర్థిక , విద్య ఉపాధి ,సామాజిక ఉన్నతి కి కుల గణన ఓ దిక్సూచై నిలవాలని ఆకాంక్షించారు. కులగ ణన ఓ గొప్ప కార్యక్రమని , దాని యొక్క ప్రాదాన్యత నీరుగారకుండ విజయవంతంగా నిలవాలని వెల్లడించారు. స్థానిక ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని అంబాల నారాయణ గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు కోరారు.

# మూడు నెలలుగా జీతాలు రాకపోవటంతో..

# కొండాపూర్ ఏరియా ఆసుపత్రి ముందు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు ధర్నా





కొండాపూర్,మేజర్ న్యూస్ : కొండాపూర్,మేజర్ న్యూస్ : కొండాపూర్ ఏరియా ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు మూడు నెలలుగా జీతాలు రాకపోవడంతో ఆసుపత్రి ముందు పేషంట్ కేర్ , శానిటేషన్, సెక్యూరిటీ ఉద్యోగులు సోమవారం ఏఐటియుసి యూనియన్ ఆధ్వర్యంలో గత 4 రోజులుగా ధర్నా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత మూడు నెలలుగా జీతాలు లేక అవస్థలు పడుతున్నామని ,ఏజెన్సీ నిర్వాహకులు జీతాలు సమయానికి ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారని, కుటుంబాన్ని పోషించుకోవడా నికి అప్పులు చేశామని,రెక్కాడితే డొక్కాడని మాకు ప్రభుత్వం వెంటనే జీతాలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా వారు ఏరియా ఆస్పత్రి సూపరిండెంట్ అనురాగిణి రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రావణ్ కుమార్, యం.రాజు, సిద్ధి రాములు, సుబ్రమణ్యం, చేన్నమ్మా, అమృఎత, మానేమ్మ, మహ్మద్ అభేద్, మంజు, ఎం. రమ, నవ్య, సుజాత, మల్లీశ్వరి, బి. లక్ష్మి, ఎం. లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ వైద్యుల మహా ధర్నా



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :ఇందిరా పార్కు ధర్నా చౌక్ వద్ద సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ గ్రామీణ వైద్యుల సమాఖ్య ఆధ్వర్యంలో మహా ధర్నా జరిగింది.ధర్నాకు ఆర్ఎంపి లు భారీగా హాజరయ్యారు ధర్నాకు మాజీ మంత్రి హరీష్ రావు సంఘీభావం తెలిపారు.ఆర్ఎంపి , పిఎంపిలపై బిఆర్ఎస్ హయాంలో ఎలాంటి కేసులు లేవన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో భయభ్రాంతులకు గురిచేసి , అక్రమ కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.మ్యానిఫెస్టోలో ట్రైనింగ్ ఇచ్చి , సర్టిఫికెట్ ఇస్తామన్నారనిఇప్పుడు రోడ్లపైకి తెస్తున్నారని అన్నారు.ఆర్ఎంపి పిఎంపిలపై ఆరోగ్యశాఖ అధికారుల వేధింపులను ఆపాలని కోరారు. గ్రామీణ వైద్యుల డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని హరీష్ రావు డిమాండ్ చేశారు.ఆర్ఎంపి , పిఎంపిలపై పెట్టిన అక్రమాకేసులు ఎత్తివేసి , వారిని వెంటనే విడుదల చేయాలన్నారు.ముషీరాబాద్ ఏమెల్యే ముఠాగోపాల్ ధర్నాలో పాల్గొన్నారు.

# 'ప్రజల కొనుగోలు శక్తి పెరగాలి'-తమ్మినేని వీరభద్రం



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : కార్పొరేట్ల కష్టం, వారు పెట్టే పరిశ్రమల వల్ల 7దశాబ్దాలుగా ప్రజలకు ఒరింగిందేమి లేదని, ఫలితం శూన్యమని సీపీఎం అగ్రేత తమ్మినేని వీరభద్రం పేర్కొన్నారు.ఇందిరాపార్క్ ధర్నా చౌక్‌లో కేంద్రబడ్జెట్ ను నిరసిస్తూ ,ప్రజాసంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. సబ్సిడీలు పారిశ్రామికవేత్తలకు ఇచ్చి ఉత్పత్తి పెంచడం వల్ల లాభం లేదని, తయారైన సరుకులు అమ్ముడు పోవడం లేదని ప్రజల కొనుగోలుశక్తి పెరిగే పాలసీలు రావాలని సీపీఎం సీనియర్ నేత ,వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తమ్మినేని వీరభద్రం పేర్కొన్నారు. ప్రజాసంఘాలే సంక్షేమానికి ప్రత్యామ్నాయం అన్నారు. పేదప్రజలకు కేంద్రప్రభుత్వం బడ్జెట్‌లో ఎక్కువ ఖర్చు పెట్టాలని , బడ్జెట్ ప్రజలకు అనుకూలంగా ఉండాలని, సంక్షేమపథకాలను పెంచాలని కోరారు. దేశంలోని 200మంది బడాపారిశ్రామిక వేత్తల సంపదపై 4శాతం పన్నువేయాలని కోరారు.జీవోల వల్ల కాక చట్టాల వల్లనే రైతులకు కనీస పంట ధర వచ్చేలా కేంద్రప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. కేంద్ర బడ్జెట్ ప్రజలకు అనుకూలముగా లేదని వీరభద్రం అన్నారు. పేదప్రజలను మభ్యపెట్టడానికి స్థాపిక ఎన్నికల్లో విజయం కోసమే రేవంత్ సర్కార్ పనిచేస్తే లాభంలేదని, ప్రజలసంఘాల ఐక్యపోరాలు వర్ధిల్లాలని కోరారు.

# శ్రీకృష్ణరాయబారము పద్యానాటిక ప్రదర్శన



తెలంగాణ రాష్ట్రప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ , 'తెలుగు రత్న' వల్లూరు శ్రీహరిరావు నిర్వహణలో 60 వసంతాల కళాసేవలో పౌరాణిక పద్యనాటిక 'శ్రీకృష్ణరాయబారం'ను త్యాగరాయగానసభలో ప్రదర్శించారు. డా.వీడీ రాజగోపాల్, డా.ఎంకేరాము, డా.బండారు సుబ్బారావు, భాస్కరరావు, పొత్తూరు వెంకట సుబ్బారావులు అతిథులుగా పాల్గొన్నారు. వల్లూరు శ్రీహరిరావు, అల్లం రామ్‌జీ,ఎర్రస్వామి చౌదరి, సోమయ్య, రాజనాల నాగేశ్వరరావు, సూర్యకుమారి-నటీనటులు ఈ నాటికలో నటించారు


**-ముషీరాబాద్,మేజర్‌న్యూస్**

# కులగణన మరోసారి పరిపూర్ణంగా చేయాలి : పాతబస్తీ బీసీ నేతల డిమాండ్



చార్మినార్, మేజర్ న్యూస్: రేవంత్ రెడ్డి సర్కార్ కుల గణన అసంపూర్ణంగా అసంబద్ధంగా చేపట్టిందని, మరోసారి కులగణన పరిపూర్ణంగా సాగేలా చేపట్టాలని తెలంగాణ ప్రభుత్వానికి పాతబస్తీ బీసీ నేతలు డిమాండ్ చేశారు. లేకపోతే పెద్ద ఎత్తున్న బీసీ నేతలు విద్యార్థులు, ఉద్యోగ వివిధ కుల సంఘాలను కలుపుకొని పోరాటం చేస్తామని వారు హెచ్చరించారు. సోమవారంనాడు బీసీ సంఘం నేత ఆకుల శ్రీనివాస్ రజక సంఘం నాయకురాలు సిహెచ్ సరిత, మున్నూరు కావు సంఘం అధ్యక్షుడు తిరుపతి శివకుమార్, దేవర ప్రవీణ్ బిక్షపతి,పద్మశాలి సంఘం అధ్యక్షులు గుర్రం ఆంజనేయులు నేత, పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి మస్నా సత్యనారాయణ, విశ్వబ్రాహ్మణ సంఘం నాయకుడు హేమంత్ చారి, నాయి బ్రాహ్మణ సంఘ నాయకుడు లింగం నాయి, ముదిరాజ్ సంఘం నాయకుడు శంకర్ ముదిరాజ్ ముస్లిం మైనార్టీ బీసీ నాయకుడు నాదీమ్ కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో బీసీలు 52శాతం వుంటే ఇన్నేళ్ల తరువాత బీసీ జనాభా ఏకంగా 46శాతానికి తగ్గిందా అని వారు ప్రశ్నించారు. 2014లో కేసీఆర్ చేపట్టిన సకలజన కుటుంబ సర్వేలోనే తెలంగాణలో బీసీలు దాదావుగా 54శాతానికి పైగా ఉన్నారని తేల్చితే రేవంత్ రెడ్డి సర్కార్ వాటిని తగ్గిస్తూ 46శాతంగా పేర్కొన్ని 10శాతంగావున్న మైనార్టీ బీసీలను కలిపి మేం కూడా బీసీలు 56శాతంగా ఉన్నారని చెబుతున్నట్లుగా రేవంత్ రెడ్డి సర్కార్ జిమ్మిక్కులు చేస్తోందని విమర్శించారు. వాస్తవంగా బీసీలు 56శాతానికి పైగా ఉన్నారని మైనార్టీ బీసీలు మరో పదిశాతం కలిపితే మొత్తంగా బీసీలు 66శాతం అవుతారని వారు గుర్తుచేశారు. అందుకే కులగణన మరోసారి జరగాలని అది కూడా పరిపూర్ణంగా సాగాలని వారు డిమాండ్ చేశారు. లేకపోతే రేవంత్ రెడ్డి సర్కార్ పై బీసీ యువజన, విద్యార్థి, మేధావి, ఉద్యోగ వర్గాలన కలుపుకొని పాతబస్తీనుంచే ఉద్యమం ప్రారంభిస్తామని వారు హెచ్చరించారు. బీసీ కులగణన పరిపూర్ణంగా చేపట్టి ఆ నివేదికను అసెంబ్లీలో ఆమోదించాలని, అదే విధంగా పార్లమెంటులోనూ ఆమోదించాలని రాష్ట్రంలోని కాంగ్రెస్ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాలను వారు డిమాండ్ చేశారు. ఇటీవల చేపట్టిన కులగణనతోనే రేవంత్ రెడ్డి సర్కార్ ముందుకెళ్తే అది బీసీలను మోసం ద్రోహం చేసినట్లేనని వారు హెచ్చరించారు. బీసీల హక్కుల సాధనకు స్థానిక సంస్థలతోపాటు చట్టసభల్లో తమ జనాభా దామాషా ప్రకారం వాటా కోసం బీసీలంతా ఏకం కావాలని వారు పిలువునిచ్చారు. ఈ మేరకు రాష్ట్రంలోని బీసీ వర్గాలను ఉద్యోగ మేధావి వివిధ కుల సంఘాలను కలిసి త్వరలోనే భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని వారు హెచ్చరించారు. బీసీలలోని వివిధ కులసంఘాలు కూడా తాము చేసే ఈ ప్రయత్నంలో భాగస్వాములవ్వాలని వారు కోరారు.

## మైండ్‌స్పేస్ సోషల్ హైదరాబాద్‌లో కళ, సంగీతం హృదయపూర్వక వేడుకలతో వాలెంటైన్స్ మంత్




హైదరాబాద్, మేజర్ న్యూస్: ఈ వాలెంటైన్స్ సీజన్లో, మైండ్స్పేస్ సోషల్ అనేది దాని అత్యంత అందమైన రూపాల్లో ప్రేమను జరుపుకోవడం–కళ పట్ల ప్రేమ, సంగీతం పట్ల ప్రేమ, స్నేహితుల పట్ల ప్రేమ మరియు ముఖ్యంగా మీ పట్ల ప్రేమ! మీరు హాయిగా ఉండే తేదీని ప్లాన్ చేస్తున్నా, సరదాగా గెలెంటైన్ విహారయాత్రను ప్లాన్ చేస్తున్నా లేదా స్వ ఎజనాత్మకత, మంచి వైబ్లను ఆస్వాదించా లనుకున్నా, మేము మీ కోసం హృదయపూర్వకమైన అనుభవాల శ్రేణిని కలిగి ఉన్నాము, దానిని మరింత తీపి చేయడానికి, పరిమిత సమయం వాలెంటైన్ డెజర్ట్స్, రుచికరమైన పానీయాలు మరియు ప్రతి క్షణానికి కొంచెం అదనవు ప్రేమను జోడించే ప్రత్యేకమైన ఆఫర్లను ప్రకటించారు.!ఆర్ట్ వరా ష్ – ఆహ్లాదకరమైన మరియు ఇంటరాక్టివ్ ఆర్ట్ సెషన్లో మీ సృజనాత్మకతను నొక్కండి. మైండ్స్పేస్ సోషల్ ఫిబ్రవరి 9 సినీసోషల్: సలామ్ నమస్తే క్లాసిక్ రోమ్–కామ్, సలామ్ నమస్తేతో హాయిగా సినిమా రాత్రని ఆస్వాదించారు. బచాటా సన్సెసర్ సోషియల్ – సాయంత్రం విశ్రాంతిగా, సూర్యాస్తమయం ప్రకంపనలతో బచాటా లయకు అనుగుణంగా నృత్యం చేశారు.సినీసామాజిక: 50 మొదటి తేదీలు కలకాలం లేని రొమాంటిక్ కామెడీతో నవ్వండి, ప్రేమించండి, 50 మొదటి తేదీలు ఫిబ్రవరి 14 ప్రేమను సెలబ్రేట్ చేసుకోవడానికి హృదయపూర్వకమైన సినిమా రాత్రి. మైండ్స్పేస్ సోషల్ ఫిబ్రవరి 14జంటల మిక్సాలజీ మాస్టర్క్లాస్ జంటల కోసం ఆహ్లాదకరమైన, ఇంటరాక్టివ్ సెషన్లో కాక్టెయిల్ తయారీ కళను నేర్చుకోండి ఫిబ్రవరి 14 ఒంటరిగా ఉన్నా, తీసుకున్నా లేదా ఇక్కడ ఉన్నా ఆస్వాదించండి.

## చిలుకూరు ఆలయ ప్రధానార్చకులు రంగరాజన్‌పై హత్యాయత్నాన్ని ఖండించిన వి.హెచ్.పి

- నిందితులను కఠినంగా శిక్షించాలి
- విహెచ్‌పి జాతీయ అధికార మీడియా ప్రతినిధి రావినూతుల శశిధర్, ప్రాంత అధ్యక్షులు నర్సింహ్మమూర్తి

వనస్థలిపురం, మేజర్ న్యూస్: పూజనీయ రంగరాజన్‌పై జరిగిన దాడి దేవాలయ వ్యవస్థపై, అర్చక వ్యవస్థపై, సామాజిక సంస్కరణ వ్యవస్థపై, యావత్ హిందూ సమాజంపై జరిగిన దాడి అని విశ్వ హిందూ పరిషత్ జాతీయ అధికార మీడియా ప్రతినిధి డా. రావినూతుల శశిధర్, ప్రాంత అధ్యక్షులు భోజనపల్లి నర్సింహ్మమూర్తి లు అన్నారు. దాడికి పాల్పడిన సంఘ విద్రోహ శక్తులను చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలని తెలంగాణ ప్రభుత్వాన్ని విహెచ్‌పి కోరుతుందని వారు తెలిపారు. సనాతన ధర్మ పరంపరకు అవమానం కల్గించిన దోషులను హిందూ సమాజం ఏనాటికి క్షమించదన్నారు. రంగరాజన్‌పై జరిగిన హత్యాయత్నం పై ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటు చేసి పూర్తి స్థాయి విచారణ జరిపించాలని వారు డిమాండ్ చేశారు. నిందితుల వెనకాల ఉన్న సంఘ విద్రోహశక్తులను చట్ట ప్రకారం ఉక్కుపాదంతో అణిచివేసే చర్యలు పోలీసులు వెంటనే తీసుకోవాలని విహెచ్‌పి డిమాండ్ చేస్తుందన్నారు. రంగరాజన్‌కు తగిన బధ్రత కల్పించాలన్నారు. హిందూ దేవాలయాల పరిరక్షణ కోసం, హిందూ సమాజాన్ని జాగృతం చేయడానికి రంగరాజన్ చేస్తున్న ఉద్యమంలో విహెచ్‌పి ఎపుడు ముందుంటుందని డా. రావినూతుల తెలిపారు.

## ఉమెన్స్ తీమ్ పార్క్‌లో బ్యూటిఫికేషన్, వాకింగ్ ట్రాక్ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయండి

### కాలనీల వాసులతో కలిసి జోనల్ కమీషనర్‌కు వినతి పత్రం అందజేసిన కటికరెడ్డి అరవిందరెడ్డి




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధి ఎన్జీఓస్‌కాలనీలోని ఉమెన్స్ తీమ్ పార్క్‌లో బ్యూటిఫికేషన్, వాకింగ్ ట్రాక్ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని బి.ఆర్.ఎస్ బిఎన్‌రె డ్డినగర్ డివిజన్ అధ్యక్షులు కటికరెడ్డి అరవిందరెడ్డి కోరారు. ఈ మేరకు కాలనీల మహిళలతో కలిసి సోమవారం జిహెచ్‌ఎమ్‌సి ఈస్ట్ జోనల్ కమీషనర్ హేమంత్ కేశవ్ పాటిల్‌కు వినతి పత్రం అందజేశారు. ఎల్బీనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ఆదేశాల మేరకు పార్క్‌లో వాకింగ్ ట్రాక్ నిర్మాణం కోసం కమీషనర్‌కు వినతి పత్రం సమర్పించామని సానుకూలంగా స్పందించిన జోనల్‌కమీషనర్ త్వరలోనే పార్క్ పనుల నిర్మాణం కోసం నిధులు మంజూరు చేసి పనులు పూర్తి చేయిస్తామని హామీ ఇచ్చినట్లు అరవిందరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట కమిటి మాజీ డైరెక్టర్ అనిల్‌చౌదరి, ఎన్జీఓస్‌కాలనీ మహిళా ప్రతినిధి యం.పి.ఎన్ వర్ధని, వాణి, తరుణం కౌసర్, సంధ్య, సత్య తదితరులు పాల్గొన్నారు.

## అర్చకుడు రంగరాజన్‌పై దాడి చేసిన వీరరాఘవరెడ్డిపై కఠిన చర్యలు తీసుకోవాలి : బ్రాహ్మణ వెల్ఫేర్ అసోసియేషన్

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃచిలుకూరు బాలాజీ ఆలయ అర్చకులు రంగరాజన్‌పై దాడిని బ్రాహ్మణ వెల్ఫేర్ అసోసియేషన్ తీవ్రంగా ఖండించింది. బ్రాహ్మణులు, సనాతన ధర్మం మీద దాడులు ఎక్కువ అవుతున్నాయని, తెలిసి తెలియక విషయం పరిజ్ఞానం లేని నాస్తికులు నేటి సమాజంలో ఎక్కువ అవుతున్నారని బ్రాహ్మణ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు చింతపల్లి మంగపతిరావు, అధ్యక్షులు పోచంపల్లి శ్రీధర్‌రావు, కార్యదర్శి నందిరాజు లక్ష్మీనారాయణ, సంఘటన కార్యదర్శి పోగుల రాంబాబులు తెలిపారు. సమ సమాజ నిర్మాణానికి కృషి చేసే బ్రాహ్మణుల మీద దాడి చేసే వారిపై తీవ్ర చర్యలను తీసుకొని ధర్మాన్ని రక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. రంగరాజన్‌పై జరిగిన దాడి హిందూ దేవాలయాలపై, సనాత న ధర్మంపై జరిగిన దాడి అని వారు పేర్కొన్నారు. అర్చకుల మీద దాడిచేసిన వీర రాఘవ రెడ్డికి కఠిన శిక్ష పడేలా ప్రభుత్వం చూడాలని, ప్రతి దేవాలయం ప్రజల ఆస్తి, దేవాలయ ఉద్దరణకు, ప్రజల సౌకర్యం కోసం చేసే నిర్మాణాలు అడ్డుకోరాదని, అడ్డుకునే వారిని ప్రభుత్వం శిక్షించాలని వారు డిమాండ్ చేశారు.

# పెట్టుబడిదారీ రాజ్యానికి దేశ ప్రతిష్ఠను తాకట్టు పెట్టిన మోడీ సిగ్గు చేటు,

- భారతీయ పౌరులపై ట్రంప్ వైఖరికి మోదీ మౌనం వహించడం అప్రజాస్వామికం,
- వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్ర,
- ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి

హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): భారత పౌరులపై అమెరికా దుర్మార్గంగా వ్యవహరించడాన్ని అభ్యంతరం చెప్పడంలో విఫలమవడం ద్వారా మరోసారి తన క్రూరమైన వైఖరిని బహిర్గతం చేసిన మోదీ ప్రభుత్వం మౌనం వహించడం సిగ్గుచేటని, అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) హైదరాబాద్ జిల్లా కార్యదర్శి నెర్లకంటి శ్రీకాంత్ అన్నారు. ఈ మేరకు సోమవారం ఏఐవైఎఫ్ఆధ్వర్యంలో హిమాయత్ నగర్ లోని సత్యనారాయణ రెడ్డి భవన్ నుండి వై జంక్షన్ కూడలి వరకు వినూత్న పద్ధతిలో చేతుల కు సంకెళ్లు వేసుకొని నిరసన తెలిపారు. అనంతరం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఫ్లెక్సీ ను దగ్ధం చేశారు. అమెరికా నుండి 104 మంది భారతీయ పౌరులను అమెరికా నుండి బహిష్కరించిన అమానవీయ ఆమోదయోగ్యం కాని విధానం అని ఖండించారు. అమెరికా సైనిక విమానంలో సంకెళ్లు వేసుకుని, పరిమిత కదలికతో వ్యక్తులను సుదీర్ఘ ప్రయాణం చేయమని బలవంతం చేయడం మానవ గౌరవం ప్రాథమిక మానవ హక్కులను ఉల్లంఘించడ మేనని, ఇటువంటి ప్రవర్తన శోచనీయం అన్నారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్ర లు సంయుక్తంగా మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా భారతీయ ప్రయోజనాలను కాపాడతామని గొప్పలు చెప్పుకునే కేంద్ర ప్రభుత్వం వాస్తవానికి, ఇటువంటి కఠినమైన బహిష్కరణ చర్యల నేపథ్యంలో తన సొంత ప్రజలకు కనీస గౌరవాన్ని అందించడంలో మోదీ ప్రభుత్వం విఫలమైంద న్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అమెరికా ముందు లొంగిపోయారని మండిపడ్డారు. మోదీ అమెరికా సందర్శించినప్పుడల్లా కోట్లాది రూపాయలు ప్రచారం కోసం ఖర్చు చేస్తారు.'హౌడీ మోడీ,నమస్తే ట్రంప్' వంటి కార్యక్రమాల స్పాన్సర్లు 104మంది భారతీయులు స్వదేశానికి పంపేందుకు గౌరవప్రదమైన ప్రయాణాన్ని ఏర్పాటు చేయలేకపో యారని, గొలుసులతో బంధించి, చేతులకు బేడీలు వేసి అత్యంత




క్రూరంగా వ్యవహరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.దౌత్యపరంగా ఇది మోదీ సర్కారు ఘోర వైఫల్యంగా భావించాల్సి ఉంటుందన్నారు. మోదీ ప్రభుత్వం వెంటనే అమెరికా అధికారులతో చర్చలు జరిపి బహిష్కరించబడిన వారికి న్యాయమైన చికిత్స అందించాలని, విదేశాలలో ఉన్న భారతీయ పౌరుల హక్కులను కాపాడాలని వారు డిమాండ్ చేశారు.ఈ తీవ్ర అన్యాయాన్ని దృష్టిలో ఉంచుకుని ,అమెరికా భారత ప్రభుత్వాలు జవాబుదారీతనం వహించాలని డిమాండ్ చేశారు. పౌరుల పట్ల ఈ అవమానకరమైన ప్రవర్తనను వ్యతిరేకించడంలో భారతదేశం ఇటువంటి అవమానాన్ని సహించదనే బలమైన సందేశాన్ని పంపడంలో అన్ని ప్రజాస్వామ్య ప్రగతిశీల శక్తులు ఏకం కావాలని వారు పిలువునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీమాన్, హైదరాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహమూద్, ఉపాధ్యక్షుడు మాజిద్ అలీ ఖాన్, కళ్యాణ్, అనిల్ కుమార్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు మధు, సంజయ్ కుమార్, సుమన్, గణేష్, భాను ప్రకాష్, స్వామి, వేణు, రమేష్, చెట్టుకింది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సుచిత్ర త్రివేణి స్కూల్లో ప్లే అండ్ డిస్కవర్ సైన్స్ ఎక్స్ పో



జీడిమెట్ల మేజర్ న్యూస్ : స్థానిక సుచిత్ర త్రివేణి స్కూల్లో సోమవారం ప్లే అండ్ డిస్కవర్ సైన్స్ ఎక్స్ పో సందర్భకులను విశేషంగా ఆకట్టుకుంది. నర్సరీ నుండి ఏడవ తరగతి వరకు విద్యార్థులు దాదావు 200 పైగా వివిధ పార్యాంశాలు, సైన్స్ ప్రాజెక్టు ప్రదర్శించారు. వీటిలో రాకెట్ సైన్స్ చంద్రయాన్– 3 ఖగోళంలో అనుకూల నివాస ప్రాంతాలుతో పాటు వివిధ సబ్జెక్టుల నుండి సులభంగా అర్థం కావడం కోసం తయారు చేసిన మోడల్స్ తల్లిదండ్రులను సందర్శకులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమాన్ని మిడిల్ ఏజ్ బయోపిక్ ఫేం మౌళి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ప్రముఖ యూట్యూబ్ జై కృష్ణ కూడా హాజరై విద్యార్థులను ఉపాధ్యాయులను ప్రశంసించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులు చదువులో మరింత అభివృద్ధి సాధించవచ్చని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో సి ఆర్ ఓ వెంకట్రావు, స్కూల్ ప్రిన్సిపల్ వాణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం
11 ఫిబ్రవరి 2025

## చిలుకూరు బాలాజీ దేవాలయం ప్రధాన అర్చకులు రంగరాజన్‌పై దాడి ప్రజాస్వామ్యానికే మాయనిమచ్చ–బండారి రాధిక



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: చిలుకూరులోని చారిత్రాత్మకమైన శ్రీ చిల్కూరు బాలాజీ దేవాలయం ప్రధాన అర్చకులు రంగరాజన్‌మీద కొందరు గుర్తు తెలియని దుండగులు దాడి చేయడం ప్రజాస్వామ్యానికే మాయనిమచ్చఅని,ఇలాంటి దాడికి పాల్పడిన నిందితులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పట్టుకుని కఠినంగా శిక్షించాలని బి.జె.పి. గోల్కొండ జిల్లా ఉపాధ్యక్షురాలు బండారి రాధిక రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం కార్వాన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బండారి రాధిక మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో దాడులకు,దౌర్జన్యాలకు తావులేదని, ఇలాంటి దాడులను ప్రజాస్వామ్యవాదులందరు ముక్తకంఠంతో ఖండించాలన్నారు. చిలుకూరు దేవాలయం ప్రధాన అర్చకులు రంగరాజన్ ఇక్కడి దేవాలయాన్ని ఎంతో అద్భుతంగా నిర్వహిస్తూ, దేవాలయానికి విచ్చేసే,భక్తులకు తగిన హితోపదేశంచేసి, వారిని భక్తి,అధ్యాత్మిక మార్గంలోకి తీసుకురావడంలో ఎంతో విశేషంగా కృషి చేస్తున్నారని ఆమె గుర్తు చేశారు. భారతీయ సంస్కృతి,సాంప్రదాయాలకు పెద్దపీటంవేసి, ఇక్కడి దేవాలయాన్ని ఎంతో క్రమశిక్షణతో నిర్వహించి, భక్తులనుంచి విశేష ఆదరణను చూరగొంటున్న రంగరాజన్‌మీద దుండగులు ఏకంగా దాడికి దిగడం వెనుక మతోన్మాదుల కుట్ర దాగి ఉందని,ఈ దాడిని ప్రతి ఒక్కరు ఖండిస్తున్నారని ఆమె చెప్పారు. భక్తికి,అధ్యాత్మిక బోధనకు ప్రధాన కేంద్రంగా భాసిల్లుతున్న చిలుకూరు బాలాజీ దేవాలయం ప్రధాన అర్చకులు రంగరాజన్ చేస్తున్న కృషిని,గుర్తు తెలియని మతోన్మాద దుండగులు ఆయనమీద దాడికి పాల్పడ్డారని, రంగరాజన్‌మీద దాడికి పాల్పడిన నిందితులను పోలీసు యంత్రాంగం సత్వరమే పట్టుకుని,వారిని కఠినంగా శిక్షించాలని బండారి రాధిక రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## సమస్యలు లేని డివిజన్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యం : కార్పొరేటర్ మాజీ మార్తా వాణి ప్రసాద్

నిజాంపేట్ మేజర్ న్యూస్ : సమస్యలు లేని డివిజన్ గా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని, అందుకు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకుంటూ, ప్రజా సమస్యల పరిష్కారంతోపాటు మౌలిక వసతులు కల్పినకు ఎల్లవేళలా కృాఎషి చేస్తున్నామని మాజీ కార్పొరేటర్ మార్తా వాణి ప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం లేక్ వ్యూ కాలనీవాసులు, అంబీర్ లేక్ వాకర్స్ అసోసియేషన్, మైత్రి లేక్ వ్యూ అపార్ట్మెంట్ సభ్యులు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 6వ మాజీ కార్పొరేటర్ మార్తా వాణి ప్రసాద్ సేవలకు గాను ఘన సన్మానం చేసి అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మార్తా వాణి ప్రసాద్ మాట్లాడుతూ కాలనీలో నెలకొన్న ప్రతి సమస్యను ప్రజలు తన దృా ఎష్టికి తీసుకురాగానే వెంటనే సంబంధిత అధికారులతో చర్చించి ఎప్పటికప్పుడు ఆ సమస్యల పరిష్కారానికి శాశ్వత పరిష్కారం చూపేందుకు నిరంతరం కృాఎషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రమేష్, మైత్రి అసోసియేషన్



సంజయ్, ఇండియా లింక్ వ్యూ ఫ్రెంట్ రేవతి, హరిబాబు, కాంగ్రెస్ పార్టీ లీడర్ మధుసూదన్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ లీడర్ జస్వంత్ పాల్గొనడం జరిగింది.

## జాంబాగ్ యాదవ సంఘం భవనంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే టి. రాజాసింగ్




అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జ్‌,మేజర్‌న్యూస్‌: జాంబాగ్‌లోని యాదవ సంఘం భవనంలో ఆదివారం అగర్వాల్ మానవ సేవా మంచ్, జాంబాగ్ యాదవ సంఘంల సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని గోషామహల్ ఏమ్మెల్యే టి. రాజాసింగ్ విచ్చేసి ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో బి.జె.పి. గోల్కొండ జిల్లా అధ్యక్షులు వి. పాండు యాదవ్, విఠోటా దేవాలయ కమిటీ అధ్యక్షులు వి. కిషన్ యాదవ్,గ్రేటర్ హైదరాబాద్ యాదవ సంఘం అధ్యక్షులు బోయిని వెంకటేష్ యాదవ్,కోశాధికారి ఏషం మనీష్ యాదవ్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 300 మందికి ఉచితంగా వైద్య చికిత్సలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కిమ్స్,స్వరూప్,ఏషియన్,ఈ.ఎన్.టి.,కేర్,ఎన్.కె.డెంటల్ ఆసుపత్రికి సంబంధించిన వైద్యులు,సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటి పన్నులను ఆన్‌లైన్‌లో వచ్చేలా చెయాలని అడిషనల్ కలెక్టర్‌కు వినతిపత్రం అందించిన బీజేపి నాయకులు

జవహర్ నగర్, మేజర్‌న్యూస్‌: జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్‌లోని అన్ని నివాసాలకు ఇంటి పన్నులు తీసుకోడంతో పాటు ఆన్‌లైన్‌లో ఇంటి యజమాని పేరు వచ్చేలా చూడాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం బీజేపీ అధ్యక్షులు కమల్, కర్లపూడి జోగారావు ఆధ్వర్యంలో గ్రామకంఠంలో నిర్మించి నివసిస్తున్న నివాసాలకు చెల్లించిన ఇంటి పన్నులను ఆన్‌లైన్‌లో వచ్చేలా చెయాలని కోరుతూ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ కార్యలయంలోని ప్రజాదర్బార్‌లో అడిషనల్ కలెక్టర్ విజయేందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. 2018, 19, 20వ సంవత్సరంలలో చెల్లించిన పన్నులకు ఇంటి పేరు చేర్చకపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురౌతున్నారని, నల్లా కనెక్షన్ వంటి సౌకర్యాలు కల్పించడంలేరని తెలియజేశారు. ఇంటి పన్నులను ఆన్‌లైన్లో వచ్చే విధంగా అవకాశం కల్పిస్తే రిజిష్ట్రేషన్ చే యించుకుంటారని, మున్సిపల్‌కు మరింత ఆదాయం పెరుగుతుందని విన్నవించారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో




ఓబిసి మోర్చ జిల్లా అధ్యక్షులు మహేందర్‌యాదవ్, నాయకులు లిఖిత , రామునాయక్, వెంకన్న, బొమ్మ యాదగిరి, వంశీ, అనీల్, రాజు, ఇలైకుమార్, శ్రీనివాస్, మహేశ్వరి తదితరులు ఉన్నారు.

## ప్రజావాణికి 1561 ఆర్జీలను స్వీకరించిన జిల్లా అదనపు కలెక్టర్ కదిరవన్ పలాని



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: లక్డికాపూల్‌లోని హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 1561 ఆర్జీలను జిల్లా అదనపు కలెక్టర్ కదిరవన్ పలాని తెలిపారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు కదిరవన్ పలాని,ముకుందరెడ్డిలు పాల్గొని ప్రజలనుంచి నేరుగా ఆర్జీలను స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు తమకు అందజేసిన ఆర్జీలను సంబంధిత జిల్లా అధికారులు సత్వరమే సమస్యలను పరిష్కరించాలని ఆయన ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో ప్రధానంగా సివిల్ సప్లయ్‌కు సంబంధించి 743,గృహ నిర్మాణకు సంబంధించి 735 ఆర్జీలు,పెన్షన్లకోసం 55 ,డి.ఈ.ఓ. కార్యాలయానికి 4,ఇతర శాఖలకు సంబంధించి 24 దరఖాస్తులు అందినట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ డివిజన్ ఆర్డీవో పి. సాయిరాం,జిల్లా అధికారులు ఆర్. రోహిణి,జి. ఆశన్న,కోటాజీ,డి.ఎం.హెచ్.ఓ.డా. జె. వెంకటి,సుబ్రమణ్యం ,ఇలియాజ్ అహ్మద్,రాజేందర్,శ్రీరామ్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ నిర్మాణానికి విరాళం



నిజాంపేట్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మధురనగర్ కాలనీలో అష్టలక్ష్మి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ భవన నిర్మాణానికి దాతలు ముందుకు వచ్చి తమ వంతుగా వస్తురూపేనా ధన రూపేనా సహాయాన్ని అందజేస్తున్నారు. సోమవారం నిజాంపేట్ గోకుల్ కన్స్ట్రక్షన్ ప్రోప్రైటర్లు మధుసూదన్ రెడ్డి, తిరుపాలయ్యలు రూ. 51,000 అష్టలక్ష్మి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ సభ్యులు జి. విష్ణువర్ధన్ రెడ్డి, పి.రాంబాబు , సిహెచ్ లింగయ్య, మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ లకు తమ వంతుగా ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్బంగా ఆలయ నిర్మాణానికి, అభివృాఎద్ధికి సహకరించిన దాతల కుటుంబానికి ఆలయ నిర్మాణ కమిటీ తరువున ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.

## నాణ్యమైన డయాలసిస్ సేవలు మరింత చేరువలో
## –అపోలో డయాలసిస్ క్లినిక్ ప్రారంభం–ఎన్ఎస్ఆర్ హాస్పిటల్ వరంగల్






హైదరాబాద్, మేజర్ న్యూస్: అపోలో హెల్త్, లైఫ్‌స్టైల్ లిమిటెడ్‌కు అనుబంధంగా ఉన్న అపోలో డయాలసిస్ క్లినిక్స్ తన కొత్త డయాలసిస్ కేంద్రాన్ని వరంగల్ అపోలో రీచ్ ఎన్ఎస్ఆర్ హాస్పిటల్‌లో ప్రారంభించింది. దీని ఉద్దేశ్యం మూత్రపిండ సమస్యలు (కిడ్నీ సమస్యలు) ఎదుర్కొంటున్న రోగులకు అత్యుత్తమ డయాలసిస్ వైద్య సేవలు అందించడం అధునాతన సాంకేతికతతో నిర్మించబడిన ఈ సెంటర్‌లో అనుభవజ్ఞులైన నెఫ్రోలజిస్ట్‌లు (కిడ్నీ నిపుణులు), ప్రత్యేక శిక్షణ పొందిన డయాలసిస్ సాంకేతిక నిపుణులు అందుబాటులో ఉంటారు. రోగులు ఇకపై ఆరోగ్యశ్రీ, ఇతర ప్రధాన వైద్య బీమా పథకాల ద్వారా డయాలసిస్ సేవలను పొందవచ్చు. ఇది రోగుల కోసం ఆర్థికంగా సులభతరం చేస్తుంది. మా లక్ష్యం ప్రపంచస్థాయి వైద్య సేవలను సామాన్య ప్రజలకు అందుబాటులో కల్పించడమే.

అపోలో డయాలసిస్ క్లినిక్ ప్రారంభం సందర్భంగా ప్రముఖుల వ్యాఖ్యలు

డా.నిర్మల్ పాలపయ్య ఎండి., డిఎం., సీనియర్ నెఫ్రోలజిస్ట్

డయాలసిస్ చికిత్సలో వేగం, సమగ్రత ఎంతో అవసరం, మూత్రపిండ సంబంధిత వ్యాధులను సమయానికి గుర్తించి చికిత్స చేయడం ద్వారా రోగుల జీవన ప్రమాణాలను పెంచవచ్చు. ఈ డయాలసిస్ సెంటర్ ఆధునిక పద్ధతులతో కూడిన చికిత్సలను అందించడంలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు.

ఎం. సుధాకర్‌రావు, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్, అపోలో డయాలసిస్ క్లినిక్స్

ఈ అధునాతనమైన డయాలసిస్ క్లినిక్ ద్వారా అనేకమంది కిడ్నీ వ్యాధిగ్రస్తులకు ఉన్నతమైన డయాలసిస్ సేవలను అందించడం జరుగుతుంది. ఇక్కడ ప్రభుత్వ, ప్రైవేట్ బీమా పథకాల సహకారంతో సేవలన అందించడం ద్వారా, ప్రతిడయాలసిస్ రోగి తగిన చికిత్స పొందేలా చేయడమే మా లక్ష్యం. భవిష్యత్తులో, అపోలో డయాలసిస్ క్లినిక్‌లు నగరాలకు మాత్రమే పరిమితం కాకుండా జిల్లాలకు, మండలాల స్థాయికి కూడా విస్తరిస్తూ మెరుగైన వైద్య సేవలను అందించడానికి సిద్ధం చేస్తున్నాము. అధునాతనమైన సాంకేతిక పరిజ్ఞానంతో అనుభవ జ్ఞులైన వైద్య సిబ్బంది సహకారంతో ప్రపంచస్థాయి డయాలసిస్
సేవలను ప్రతి రోగికి అందేలా, కిడ్నీ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు.

ఎన్. సంపత్‌రావు, చైర్మన్, ఎన్ఎస్ఆర్ గ్రూప్

మా హాస్పిటల్‌లో అపోలో డయాలసిస్ క్లినిక్‌ను ఏర్పాటు చేయడం గర్వించదగిన విషయం. అధునాతన కిడ్నీ చికిత్సను అందించడంలో భాగస్వామ్యం కావడం మాకు ఆనందంగా ఉంది. మేము మరిన్ని రోగులకు ఈ కిడ్నీ చికిత్సను అందించడంలో భాగస్వామ్యం కావడం మాకు ఆనందంగా ఉంది.మేము మరిన్ని రోగులకు ఈ సేవలను అందించడానికి కృషి చేస్తామన్నారు.

అపోలో డయాలసిస్ క్లినిక్ గురించి:అపోలో డయాలసిస్ భారత దేశంలో ప్రముఖ మూత్రపిండ సంరక్షణ సేవలను అందించే సంస్థ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్నాటక, తమిళనాడు, అసోం, బీహార్, పంజాబ్, హరియాణా, ఉత్తరప్రదేశ్, ఢిల్లీలో 140+ కేంద్రాలతో మా సేవలు విస్తరించాయి.